

మళ్లీ పోటీ చేసేది నేనే..

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




15 ఆస్పత్రుల్లో ఎన్ఆర్సీల ఏర్పాటు

సంపుటి : 03 సంచిక : 281 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 23-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## కోర్టు వీడియోలు రిలీజ్ చేయడం నేరం



❖ఎల్లో మీడియాకు ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టదు.. ఎల్లోమీడియాకు విపరీతమైన కుల గజ్జి పట్టింది అంటూ ఘాటు విమర్శలు చేశారు మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు.

❖వైఎస్సార్‌సీపీ వైఎస్ జగన్ సీబీఐ కోర్టులో ఉన్నప్పుడు వీడియో ఎలా తీశారు? అని ప్రశ్నించారు.

ఎల్లో మీడియాకు ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టదు.. ఎల్లోమీడియాకు విపరీతమైన కుల గజ్జి మిగతా 2లో

## అన్ని డిమాండ్లను పరిశీలించి

# నిర్ణయం తీసుకుంటాం

వచ్చే ఏడాది సెట్ షెడ్యూళ్లను ఈ ఏడాదే ప్రకటిస్తామన్న మంత్రి

విద్యార్థుల సమస్యలపై చర్చించిన యువజన, విద్యార్థి సంఘాల జేఏసీ

ఉపాధ్యాయులకు బోధనేతర బాధ్యతలు రద్దు చేస్తున్నట్లు ప్రకటన

అభ్యసన ఫలితాల మెరుగుపైనే దృష్టి పెట్టాలని మంత్రి లోకేష్ సూచన

ఏపీటీఎఫ్ నేతలతో సమావేశమై సమస్యలు విన్న మంత్రి

పాత పెన్షన్, తెలుగు మీడియం కొనసాగింపుపై సంఘం వినతి

రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టి సారించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించడంతో పాటు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేస్తామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు.

ఉండవల్లిలోని తన నివాసంలో విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు తమ సమస్యలతో కూడిన 11 అంశాల వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు.

విద్యార్థి, యువజన సంఘాల నాయకులతో సమావేశం

ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు దశలవారీగా చెల్లిస్తాం

విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలు, జెండాలకు అనుమతి లేదు

వర్సిటీల్లో ఖాళీగా ఉన్న 4,300 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు



ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలు, జెండాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు. అయితే, విద్యాసంస్థల పనివేళలు ముగిశాక, రాజకీయేతర సమస్యలపై చర్చించుకోవడానికి విద్యార్థి సంఘాలకు ప్రత్యేక వేదిక కల్పిస్తామని అన్నారు.

రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టి సారించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను మిగతా 2లో

## ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే విజయం తథ్యం



▶▶మహిళలతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి


▶▶కుప్పం నియోజకవర్గంలో మూడో రోజు పర్యటన

▶▶ఆత్మవిశ్వాసంతో ముందడుగేస్తే విజయం మహిళలదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. మిగతా 2లో

## విదేశీ ఉద్యోగుల్ని అనుమతించకపోతే విజయం సాధించలేం: ట్రంప్

ఇది మాగా సభ్యులు అర్థం చేసుకోవాలి

నిన్న మొన్నటి వరకు హెచ్-1బీ వీసా ఉద్యోగులంటేనే ఒంటికాలిపై లేచి వారిపై కఠిన ఆంక్షలు విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మెల్లిమెల్లిగా తత్తం బోధపడుతున్నట్టుంది.



వాషింగ్టన్ : నిన్న మొన్నటి వరకు హెచ్-1బీ వీసా ఉద్యోగులంటేనే ఒంటికాలిపై లేచి వారిపై కఠిన ఆంక్షలు విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మెల్లిమెల్లిగా తత్తం బోధపడుతున్నట్టుంది. విదేశీ ఉద్యోగుల మిగతా 2లో

## ఇదే తుది పరిష్కారానికి ఆధారం కావచ్చు

ప్రతిపాదనను తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక

ఆత్మగౌరవం, అమెరికా మద్దతు మధ్య నలిగిపోతున్న ఉక్రెయిన్



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 28-అంశాల మిగతా 2లో

## ఇంత జరుగుతున్నా సబిత ఇంద్రారెడ్డి

# స్పందించకపోవడం దారుణం

తెలంగాణ అభివృద్ధిలో రంగారెడ్డి జిల్లాది కీలకపాత్ర: కవిత

మహేశ్వరంలో సబిత అనుచరులు చెరువులను కబ్జా చేస్తున్నారని ఆరోపణ

కబ్జాలపై సబిత స్పందించకపోవడం దారుణమన్న కవిత

హైడ్రా కూడా కబ్జాలను పట్టించుకోవడం లేదని ఆరోపణ

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసిందని వ్యాఖ్య

మాజీ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు.



మాజీ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులే చెరువులను కబ్జా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కబ్జాలపై ఆమె స్పందించకపోవడం దారుణమని కవిత విమర్శించారు. హైడ్రా కూడా కబ్జాలను పట్టించుకోవడం లేదని ఆమె అన్నారు మహేశ్వరంలోని రావిర్యాల, మంత్రాల చెరువులలో మిగతా 2లో

## తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడంలో ప్రతి ఒక్కరూ

# వాటా దారులు కావాలి

తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడంలో ప్రతి ఒక్కరు వాట దారులు కావాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

జేఎన్ యూహెచ్ లో జరిగిన డైమండ్ జూబ్లీ వేడుకలకు డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

జేఎన్‌టీయూహెచ్ ఒక జాతీయ ఆస్తి అని అన్నారు. జేఎన్‌టీయూహెచ్ లక్షలాది మంది ఇంజనీర్లను సమాజానికి అందించిన సాంకేతి విశ్వవిద్యాలయం అని అన్నారు.

1965లో నాగార్జున సాగర్ లో ఇంజనీరింగ్ కళాశాలగా ప్రారంభమై 1972లో భారతదేశంలో మొట్టమొదటి సాంకేతి విశ్వవిద్యాలయంగా ప్రారంభించబడి నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించుకుందని అన్నారు.

విద్యా, నైపుణ్యం, ఉపాధి సాధనలలో బలమైన పునాదులు సాధించినప్పుడే తెలంగాణ భవిష్యత్తు వృద్ధి సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం గట్టిగా నమ్ముతు నిబద్ధతతో తెలంగాణ రైజింగ్ 2047 కు శ్రీకారం చుట్టిందని అన్నారు.

తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడానికి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు వాటదారులు కావాలని, ఇందులో జేఎన్?టీయూహెచ్ కీలక పాత్ర పోషించాల్సి ఉందని అన్నారు.

సాంస్కృతిక, సినిమాటిక్ ల్యాండ్ మార్కుల్లో ఒకటి అన్నపూర్ణ స్టూడియోస్

రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి

పెట్టుబడులకు కేంద్రంగా ఫ్యూచర్ సిటీ: భట్టివిక్రమార్క


నాగార్జున, అమల నాయకత్వం ఎంతో గొప్పది

1970ల కాలంలో ఆ ప్రాంతంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేనప్పుడు అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో.. నేటికీ అదే స్థాయిలో అవి గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ హైదరాబాద్ లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక, సినిమాటిక్ ల్యాండ్ మార్కుల్లో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తు చేసుకుంటూ.. సంస్థ గొప్ప వారసత్వాన్ని ప్రశంసించారు.



తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడంలో ప్రతి ఒక్కరు వాట దారులు కావాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.జేఎన్ యూహెచ్ లో జరిగిన డైమండ్ జూబ్లీ వేడుకలకు డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జేఎన్‌టీయూహెచ్ ఒక జాతీయ ఆస్తి అని అన్నారు. జేఎన్‌టీయూహెచ్ లక్షలాది మంది ఇంజనీర్లను సమాజానికి అందించిన సాంకేతి విశ్వవిద్యాలయం అని అన్నారు. 1965లో నాగార్జున సాగర్ లో ఇంజనీరింగ్ కళాశాలగా ప్రారంభమై 1972లో భారతదేశంలో మొట్టమొదటి సాంకేతి విశ్వవిద్యాలయంగా ప్రారంభించబడి నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించుకుందని అన్నారు. విద్యా, నైపుణ్యం, మిగతా 2లో

## హిందువులు లేకుండా ప్రపంచం ఉనికే లేదు



❄హిందువులు లేకపోతే ప్రపంచం అంతరిస్తుందన్న మోహన్ భగవత్

❄ప్రాచీన నాగరికతలు అంతమైనా మనం నిలిచి ఉన్నామని వెల్లడి

❄ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత హిందూ సమాజానిదేనన్న వైనం

❄జాతి ఘర్షణల తర్వాత తొలిసారి మణిపూర్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ పర్యటన

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. హిందువులు లేకుండా మిగతా 2లో

## జీ20 సదస్సు కోసం దక్షిణాఫ్రికాకు మోదీ





⌘ప్రధాని మోదీ మూడు రోజుల పాటు జరిగే జీ-20 శిఖరాగ్ర సదస్సు కోసం దక్షిణాఫ్రికాలోని జోహన్నెసబర్గ్‌కు చేరుకున్నారు.

⌘అక్కడి విమానాశ్రయంలో సాంస్కృతిక ప్రదర్శన బృందం మోదీకి ఘన స్వాగతం పలికింది.

ప్రధాని మోదీ శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే మిగతా 2లో

## విశ్వ ప్రేమకు ప్రతిరూపంగా

# సత్యసాయిబాబా జీవించారు

సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న రాష్ట్రపతి

శ్రీ సత్యసాయిబాబా విశ్వప్రేమకు ప్రతిరూపంగా నిలిచారని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము అన్నారు.

సత్యసాయి బాబా బోధనలు లక్షల మందికి సన్మార్గం చూపాయన్నారు.



శ్రీ సత్యసాయిబాబా విశ్వప్రేమకు ప్రతిరూపంగా నిలిచారని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము అన్నారు. మిగతా 2లో

## అక్కడ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి,

# పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలి

ఉభయ గోదావరి జిల్లాల్లో పవన్ పర్యటన.. షెడ్యూల్ ఇదే..?

జనసేన కమిటీలపై పవన్ కల్యాణ్ ఫోకస్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.

ఈ మేరకు ఆయన షెడ్యూల్‌ను జనసేన పార్టీ అధికారికంగా ఖరారు చేసింది.



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆయన షెడ్యూల్‌ను జనసేన పార్టీ అధికారికంగా ఖరారు చేసింది. మిగతా 2లో

# విదేశీ ఉద్యోగుల్ని అనుమతించకపోతే విజయం సాధించలేం: ట్రంప్

అవసరం అమెరికాకు చాలా ఉందని ఆయన తాజాగా అంగీకరించారు. ఈ విషయాన్ని 'మాగా' మద్దతుదారులు అర్థం చేసుకోకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అమెరికా-సౌదీ పెట్టుబడుల ఫోరంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలో చాలా పెద్ద సంఖ్యలో ప్లాంట్లను నిర్మిస్తామని, వాటిలో పనిచేసేందుకు నైపుణ్యం కలిగిన విదేశీయులను తీసుకురావాల్సి ఉంటుందన్నారు. వారు అమెరికన్లకు కూడా ఆ నైపుణ్యాలను నేర్పించాలని ఆయన పేర్కొన్నారు. యూఎస్‌లోని కంపెనీల్లో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టి వారిని అనుమతించక పోతే తాము విజయం సాధించలేమని ఆయన అంగీకరించారు. విదేశీ వృత్తి నిపుణులు వేలాది మందిని తమతో తీసుకురావాలని, తాము వారిని స్వాగతిస్తామని చెప్పారు.అమెరికా, భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. అమెరికా ప్రభుత్వం భారత్‌కు రెండు కీలకమైన సైనిక పరికరాల విక్రయానికి ఆమోదం తెలిపింది. దాదాపు 93 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 775 కోట్లు) విలువైన ఈ ఒప్పందంలో అధునాతన ఎక్స్‌కాలిబర్ ప్రొజెక్టైల్స్, జావెలిన్ క్షిపణి వ్యవస్థలు ఉన్నాయి. ఈ డీల్‌లో 216 ఎం982ఏ1 ఎక్స్‌కాలిబర్ వ్యూహాత్మక ప్రొజెక్టైల్స్, 100 ఎఫ్‌జీఎం148 జావెలిన్ క్షిపణులు, 25 తేలికపాటి కమాండ్ లాంచ్ యూనిట్లు (సీఎల్‌యూ) ఉన్నాయి.

# ఇదే తుది పరిష్కారానికి ఆధారం కావచ్చు

శాంతి ప్రణాళికకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. 2022 నుంచి కొనసాగుతున్న ఈ భీకర యుద్ధానికి ఒక తుది పరిష్కారం కనుగొనడానికి ఈ ప్రణాళికను ప్రాతిపదికగా తీసుకోవచ్చని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు.టెలివిజన్‌లో చేసిన ప్రసంగంలో పుతిన్ ఈ విషయం వెల్లడించారు. అమెరికా నుంచి తమకు ప్రతిపాదన అందిన విషయాన్ని ధ్రువీకరించారు. "తుది శాంతియుత పరిష్కారానికి దీనిని ఆధారంగా ఉపయోగించుకోవచ్చని నేను నమ్ముతున్నాను" అని పుతిన్ పేర్కొన్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో జరిగిన చర్చల సందర్భంగా అమెరికా వైపు నుంచి కొన్ని సర్దుబాట్లు, సౌలభ్యం చూపాలని కోరినట్లు పుతిన్ తెలిపారు. కొన్ని క్లిష్టమైన సమస్యలు ఉన్నప్పటికీ రష్యా ఈ ప్రతిపాదనకు అంగీకరించిందని ఆయన వివరించారు.అదే సమయంలో ఈ ప్రతిపాదనను ఉక్రెయిన్ తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పుతిన్ హెచ్చరించారు.

# హిందువులు లేకుండా ప్రపంచం ఉనికే లేదు

ప్రపంచం ఉనికే లేదని వ్యాఖ్యానించారు. ప్రపంచ మనుగడకు హిందూ సమాజం కీలకమని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో పర్యటిస్తున్న ఆయన.. అక్కడ ఏర్పాటు చేసిన ఓ బహిరంగ సభలో ప్రసంగించారు.'ప్రపంచంలోని ప్రతీ దేశం అన్ని రకాల పరిస్థితులను చూసింది. యునాన్ (గ్రీస్), మిస్ర్ (ఈజిప్ట్), రోమ్ వంటి గొప్ప నాగరికతలు నశించిపోయాయి. కానీ మన నాగరికత మాత్రం ఇప్పటికీ నిలిచే ఉంది. మన నాగరికతలో ఏదో ప్రత్యేకత ఉంది, అందుకే మనం ఇంకా ఇక్కడ ఉన్నాం. భారత్ అనేది అంతంలేని నాగరికతకు పేరు. మన సమాజంలో మనం ఓ బలమైన వ్యవస్థను నిర్మించుకున్నాం. దాని కారణంగానే హిందూ సమాజం ఎప్పటికీ ఉంటుంది. హిందువులు ఉనికి కోల్పోతే.. ప్రపంచానికే ఉనికి ఉండదు.

# జీ20 సదస్సు కోసం దక్షిణాఫ్రికాకు మోదీ

జీ-20 శిఖరాగ్ర సదస్సు కోసం దక్షిణాఫ్రికాలోని జోహన్నెస‌బర్గ్‌కు చేరుకున్నారు. అక్కడి విమానాశ్రయంలో సాంస్కృతిక ప్రదర్శన బృందం మోదీకి ఘన స్వాగతం పలికింది. 'ఐక్యత, సమానత్వం, స్థిరత్వం' అనే ఇతివృత్తంతో ఈసారి సదస్సును నిర్వహిస్తున్నారు. ప్రపంచ సమస్యలను చర్చించడానికి ఈ శిఖరాగ్ర సదస్సు ఓ కీలక వేదికని దక్షిణాఫ్రికా వెళ్లే ముందు మోదీ పేర్కొన్నారు. 'వసుదైవ కుటుంబకం, ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే మా దార్శనికతకు అనుగుణంగా భారత్ దృక్పథాన్ని సదస్సులో ప్రసంగిస్తా. ఆఫ్రికా గడ్డపై జరుగుతున్న తొలి జీ-20 సదస్సు కాబట్టి ఇది చాలా ప్రత్యేకం అవుతుంది. ఈ సదస్సు సందర్భంగా జరగనున్న 6వ ఐబీఎసఏ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు, భాగస్వామ్య దేశాల నేతలతో చర్చించేందుకు ఆసక్తితో ఎదురుచూస్తున్నా' అని వ్యాఖ్యానించారు

# ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే విజయం తథ్యం

ఆత్మవిశ్వాసంతో ముందడుగేస్తే విజయం మహిళలదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మూడో రోజైన శుక్రవారం ఆమె శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పర్యటించారు. శాంతిపురం మండలం నడింపల్లె, రామకుప్పం మండలం ఆనిగానూరు గ్రామాల్లో మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. శాంతిపురం మండలంలో తుమ్మిశి పెద్ద చెరువు, రామకుప్పం మండలంలో విజలాపురం చెరువు వద్ద కృష్ణా జలాలకు భువనేశ్వరి హారతి ఇచ్చారు. అంతకుముందు శాంతిపురం మండలం కడపల్లె నుంచి తుమ్మిశి పెద్ద చెరువు వరకు మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం ద్వారా పొందుతున్న లబ్ధి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. శాంతిపురం నుంచి కనమనపల్లె దాకా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా కూడా మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చే ఎన్నో రకాల వృత్తులు, పనుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌలభ్యాన్ని దుర్వినియోగం చేసుకోకుండా... ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదగడానికి వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని దుర్మార్గపు పాలన నుంచి విముక్తి చేసి ప్రజలకు సుపరిపాలన అందించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎన్నో త్యాగాలు చేశారని భువనేశ్వరి పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విచ్చలవిడిగా దొరికాయని, యువత భవిష్యత్తు ఈ మత్తులో ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశారు.నాలుగురోజుల కుప్పం పర్యటనలో భాగంగా సీఎం సతీమణి భువనేశ్వరి నియోజకవర్గం ప్రజలతో మమేకమవుతున్నారు. ఆమె మొదటిరోజు పర్యటనలో రామకుప్పం మండలం చెల్దిగానిపల్లె వద్ద ఓ బీసీ మహిళ చేసిన అభ్యర్థనను మన్నించి, వాళ్ల ఇంటికి వస్తానని వాగ్దానం చేశారు. శుక్రవారం రాత్రి తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు.

# కోర్టు వీడియోలు రిలీజ్ చేయడం నేరం

పట్టింది అంటూ ఘాటు విమర్శలు చేశారు మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు. వైఎస్సార్‌సీపీ వైఎస్ జగన్ సీబిఐ కోర్టులో ఉన్నప్పుడు వీడియో ఎలా తీశారు? అని ప్రశ్నించారు. ఆ వీడియోలను ప్రసారం చేసిన ఎల్లోమీడియా, సోషల్ మీడియాపై కేసులు పెట్టాలి అని డిమాండ్ చేశారు. కుట్ర, చంద్రబాబు కవల పిల్లలు అంటూ సెటైర్లు వేశారు. మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'వైఎస్ జగన్ కోర్టులో ఉన్న వీడియోలు రిలీజ్ చేయటం నేరం. దీనిపై కోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలి. దొంగతనంగా వీడియోలు తీసిన వారిపై చర్యలు తీసుకోవాలి. జడ్జి గారిని కూడా వీడియో తీసి దాన్ని ఎల్లో మీడియాలో ప్రసారం చేశారు. జడ్జిని కూడా చూపుతూ వీడియోలు తీయటం తీవ్రమైన నేరం. ఆ ఛానళ్లపై కోర్టు చర్యలు తీసుకోవాలి. వైఎస్ జగన్ అంటే ఎల్లో మీడియాకు భయం అందుకే.. ప్రతి నిమిషం జగన్ నామస్మరణే చేస్తున్నారు.ఎల్లోమీడియాకు విపరీతమైన కుల గజ్జి పట్టింది. జగన్ కోసం కార్యకర్తలు, అభిమానులు వచ్చినా పచ్చ బ్యాచ్ తట్టుకోలేక పోతోంది. హైదరాబాదు సీబిఐ కోర్టుకు జగన్ వెళ్తే బల ప్రదర్శన అంటూ ఎల్లోమీడియా దుష్ప్రచారం చేసింది. ఎల్లోమీడియా, సోషల్ మీడియాపై కేసులు పెట్టాలి. దీనిపై కోర్టు సుమోటోగా కేసు నమోదు చేయించాలి. చివరికి కోర్టు ప్రొసీడింగ్స్ ను కూడా దొంగతనంగా చిత్రీకరిస్తారా?. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు మేము కూడా వీడియో తీయించవచ్చు. కానీ అలాంటి దుర్మార్గపు పనులు మేము చేయలేదు. జగన్‌కు వచ్చినట్టు చంద్రబాబు, లోకేష్‌కు ఏనాడూ జనం రారు.

# మళ్లీ పోటీ చేసేది నేనే..

పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ విచారణ వేగవంతం చేసిన వేళ తన రాజీనామాపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు.స్పీకర్ నిర్ణయం మేరకు నా నిర్ణయం ఉంటుందని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు, న్యాయనిపుణులతో ప్రస్తుతం చర్చిస్తున్నానని ఒక వేళ ఉప ఎన్నిక వచ్చినా పోటీ చేసేది నేనే అని ప్రజలు గెలిచించేది కూడా నన్నే అని ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ ఓ న్యూస్ చానల్‌తో మాట్లాడిన కడియం శ్రీహరి.. నా రాజీనామాపై ప్రతిపక్షాలది అత్యుత్సాహమేనన్నారు.తాను రాజీనామా చేస్తున్నట్లు మీడియాకు ఎక్కడైనా చెప్పానా? రాజీనామాపై పరిస్థితులు, స్పీకర్ నిర్ణయాన్ని బట్టి తన డిసిషన్ ఉండబోతోందన్నారు. ఈ విషయంలో తుది నిర్ణయం త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయింపులపై ఈ నెల 23 లోపు వివరణ ఇవ్వాలని స్పీకర్ తనకు నోటీసులు ఇచ్చారని ఈ నేపథ్యంలో తాను నిన్న స్పీకర్?ను కలిసి సమాధానం ఇచ్చేందుకు మరి కొంత సమయం కావాలని కోరినట్టు చెప్పారు. తన విజ్ఞప్తిపై స్పీకర్ సానుకూలంగా స్పందించారని తనకు ఎన్నిరోజుల సమయం ఇస్తారనేది ఇవాళ స్పీకర్ వెల్లడిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 15 ఆస్పత్రుల్లో ఎన్‌ఆర్సీల ఏర్పాటు

రాష్ట్రంలోని 15 ప్రధాన ప్రభుత్వాసుపత్రుల్లో త్వరలో న్యూ ట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లు(ఎన్‌ఆర్సీ) ఏర్పాటు చేయనున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన జారీచేశారు. ఈ కేంద్రాల ద్వారా ఐదేళ్లలోపు చిన్నారులకు వైద్య, పోషకాహార సేవలందుతాయన్నారు. 15 ఎన్‌ఆర్సీల్లో 11 గిరిజన ప్రాంతాల్లో వస్తాయని పేర్కొన్నారు. వీటన్నింటిలో చిన్నారుల కోసం 115 పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 21 ఎన్‌ఆర్సీలు ఉన్నాయని, వాటిల్లో 340 పడకలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గ్రామాల్లోని ఆశా, ఏఎన్ఎంలు అందించే సమాచారంతో పీహెచ్‌సీ వైద్యులు చిన్నారులకు పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసిన తర్వాత ఎన్‌ఆర్సీ కేంద్రాలకు పంపిస్తారని పేర్కొన్నారు.

# తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడంలో ప్రతి ఒక్కరూ వాటా దారులు కావాలి

ఉపాధి సాధనలలో బలమైన పునాదులు సాధించినప్పుడే తెలంగాణ భవిష్యత్తు వృద్ధి సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం గట్టిగా నమ్మతు నిబద్ధతతో తెలంగాణ రైజింగ్? 2047 కు శ్రీకారం చుట్టిందని అన్నారు.తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడానికి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు వాటదారులు కావాలని, ఇందులో జేఎన్?టీయూహెచ్ కీలక పాత్ర పోషించాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా సంస్కరణలు జరుగుతున్నాయని అన్నారు. నియామక పరీక్షల్లో రాష్ట్రం విశ్వాసం, పారదర్శకత, గౌరవాన్ని పునరుద్ధరించిందని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం ద్వారా సాంకేతిక విద్యను ఆధునీకరిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 65 ఐటిఐలు ఇప్పటికే అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయబడుతున్నాయని అన్నారు. విద్యా అనేది ఖర్చు కాదు, భవిష్యత్తు కోసం పెట్టుబడి అని ప్రతి ఒక్క విద్యార్థి నమ్ముతూ చదవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.భూమి లీజు సమస్య పరిష్కారం, పన్ను మినహాయింపు, మౌలిక సదుపాయాల పునరుద్ధరణ కోసం 8 వందల కోట్ల బడ్జెట్ అవసరమంటూ జేఎన్‌టీయూహెచ్ నుంచి వచ్చిన చట్టబద్ధమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తామని అన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు కే. కేశవరావు మాట్లాడుతూ జేఎన్ టీయూహెచ్ విద్యా రంగానికి ఆరు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలను అభినందించారు. జేఎన్‌టీయూహెచ్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకు రావడానికి పూర్వ విద్యార్థుల పాత్ర విశిష్టమైందని అన్నారు. అనంతరం డైమండ్ జూబ్లి వేడుకల పైలాన్‌ను ప్రారంభించారు. అనంతరం వర్సిటి వీసీ ప్రొఫెసర్? కిషన్? కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధికి, జేఎన్ టీయూహెచ్‌కు ప్రపంచ ఖ్యాతిని తీసుకురావడంలో పూర్వ విద్యార్థుల పాత్ర అమోఘమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ వి. బాలకిష్ట రెడ్డి, సాంకేతిక విద్యా కమిషనర్, ఐఏఎస్ కృష్ణ ఆదిత్య, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, వర్సిటి రెక్టార్ డాక్టర్ కే. విజయ్ కుమార్ రెడ్డి, రెక్టార్ డాక్టర్ కే. వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ మీడియాలో వివిధ కోర్సులు చేస్తున్న విద్యార్థుల సృజనాత్మకతను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశంసించారు. ఆయన అక్కినేని నాగార్జున, అమలలతో కలిసి కాలేజీని సందర్శించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఆర్ ను గుర్తు చేసుకున్నారు. 1970ల కాలంలో ఆ ప్రాంతంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేనప్పుడు అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో.. నేటికీ అదే స్థాయిలో అవి గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ హైదరాబాద్ లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక, సినిమాటిక్ ల్యాండ్ మార్కుల్లో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తు చేసుకుంటూ.. సంస్థ గొప్ప వారసత్వాన్ని ప్రశంసించారు. ప్రపంచ స్థాయిలో చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున, అమల నాయకత్వం ఎంతో గొప్పదని కొనియాడారు.అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని చూశానని, ఆ సినిమా గుండెలను తాకేలా ఉందని కితాబిచ్చారు. తెలంగాణ ఆర్థిక వృద్ధికి ప్రభుత్వ దార్శనికతను ఆయన హైలైట్ చేస్తూ.. "2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం ఎదురుచూస్తున్నాం" అని అన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు భాగస్వాములు కావాల ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో శుక్రవారం కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'మీ అందరి సహకారంతో 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యం సాధించాల్సి ఉంది' అని పేర్కొన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ఆర్థిక పరిపుష్టి, సానుకూల వాతావరణం, నిపుణులైన మానవ వనరులతో తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామమన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 లక్షల కోట్ల డాలర్లకు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో తమ సర్కారు పని చేస్తోందని చెప్పారు. డెల్లాయిట్, ఈవై, కేపీఎంజీ, బీసీజీ, పీడబ్ల్యూసీ, జెఎల్‌ఎల్ తదితర సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని అత్యుత్తమ పోలీసు వ్యవస్థల్లో తెలంగాణ పోలీసు ఒకటని, శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉంటాయని ఆయన తెలిపారు.

# అన్ని డిమాండ్లను పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం

పూర్తిస్థాయిలో చెల్లించడంతో పాటు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేస్తామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు.ఉండవల్లిలోని తన నివాసంలో విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు తమ సమస్యలతో కూడిన 11 అంశాల వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు.గత ప్రభుత్వం సుమారు రూ.4,200 కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను పెండింగ్‌లో పెట్టిందని లోకేశ్ తెలిపారు. ఆర్థిక వెసులుబాటును బట్టి ఈ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలు, జెండాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు. అయితే, విద్యాసంస్థల పనివేళలు ముగిశాక, రాజకీయేతర సమస్యలపై చర్చించుకోవడానికి విద్యార్థి సంఘాలకు ప్రత్యేక వేదిక కల్పిస్తామని అన్నారు.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో సుమారు 4,300 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, న్యాయపరమైన చిక్కులను అధిగమించి వీలైనంత త్వరగా వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని లోకేశ్ వెల్లడించారు. వచ్చే ఏడాదికి సంబంధించిన కామన్ ఎంట్రన్స్ టెస్టుల షెడ్యూల్‌ను ఈ ఏడాదే విడుదల చేసి, పక్కాగా అమలు చేస్తామని తెలిపారు. విద్యార్థుల బస్ పాస్‌ల జారీ ప్రక్రియను సులభతరం చేసేందుకు అపార్ ఐడీతో అనుసంధానం చేస్తామని చెప్పారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ ప్రచార కార్యక్రమాలకు ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు.మంత్రి దృష్టికి విద్యార్థి సంఘాల జేఏసీ పలు కీలక డిమాండ్లను తీసుకెళ్లింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసే జీవో నెం.77ను, పీపీపీ పద్ధతిలో ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటుకు సంబంధించిన జీవో నెం.107, 108లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్లను రద్దు చేసి, పాత ఆఫ్ లైన్ విధానాన్ని కొనసాగించాలని, మూసివేసిన 2,000 ప్రభుత్వ పాఠశాలలను తిరిగి తెరవాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని, ఖాళీగా ఉన్న వార్డెన్, ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇకపై బోధనపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని, వారికి ఎలాంటి బోధనేతర పనులు అప్పగించబోమని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ నేతృత్వంలోని ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో వచ్చే నెలలో నిర్వహించే 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం)' మినహా ఉపాధ్యాయులకు ఇతర పనులేవీ ఉండవని హామీ ఇచ్చారు. డీఈఓ, ఎంఈఓలు కూడా కేవలం అభ్యసన ఫలితాలపైనే దృష్టి కేంద్రీకరించాలని, వారికి సర్వీస్ రూల్స్ వంటి బాధ్యతలు అప్పగించబోమని తేల్చిచెప్పారు. కడపలో విజయవంతమైన 'మోడల్ స్మార్ట్ కిచెన్ల'ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత 17 నెలల్లో ఉపాధ్యాయ సంఘాలు తన దృష్టికి తెచ్చిన 423 సమస్యల్లో ఇప్పటికే 200 పరిష్కరించామని, మరికొన్ని పరిశీలనలో ఉన్నాయని వివరించారు.ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నేతలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, 2011కు ముందు ఉద్యోగంలో చేరిన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, 2003కు ముందు చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంను సమాంతరంగా కొనసాగించాలని, మండలానికి కనీసం ఒక తెలుగు మీడియం పాఠశాల ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలని, ఎంఈఓలుగా ప్రధానోపాధ్యాయులనే నియమించాలని కోరారు. యాప్‌లలో వివరాలు అప్‌లోడ్ చేసే భారాన్ని తగ్గించాలని, ఉపాధ్యాయుల బదిలీల వల్ల ఖాళీ అయిన పోస్టుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. కేజీబీవీ టీచర్లకు టైమ్ స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సరైన సర్వీస్ రూల్స్ రూపొందించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రతి మూడు నెలలకోసారి సమావేశం నిర్వహించాలని విన్నవించారు.ఉపాధ్యాయ సంఘం నేతలు లేవనెత్తిన అన్ని అంశాలను సావధానంగా విన్న మంత్రి లోకేశ్, వాటి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# విశ్వ ప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయిబాబా జీవించారు

పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో వారు మాట్లాడుతూ సత్యసాయి బాబా బోధనలు లక్షల మందికి సన్మార్గం చూపాయన్నారు.సత్యసాయి సందేశంలో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారన్నారు. తన సందేశాలతో అనేక మందిని సేవా మార్గంలోకి నడిపిన మహనీయులు సత్యసాయిబాబా అని కొనియాడారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి ఉచిత వైద్య, విద్యా సేవలు అందిస్తున్నారన్నారు. అటువంటి వారి జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్రపతి తెలిపారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శనివారం.. పుట్టపర్తిలో పర్యటిస్తున్నారు. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆమె సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.ఆమె వెంట సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి చంద్రబాబు, లోకేశ్ లు ఘన స్వాగతం పలికారు.మహాసమాధి దర్శనానంతరం హిల్ వ్యూ స్టేడియంకు చేరుకున్న రాష్ట్రపతి.. సత్యసాయిబాబా విశిష్ఠత గురించి తెలిపారు. ఆయన బోధనలు ఎంతో మందిని సన్మార్గంలో నడిపించాయన్నారు. సత్యసాయి సందేశంతో కోట్లాదిమంది సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఆయన శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారు.ప్రత్యేక విమానంలో బయలుదేరి రాష్ట్రపతి పుట్టపర్తికి చేరుకున్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో రాష్ట్రపతితో కలిసి సీఎం, ఇతర మంత్రులు పాల్గొననున్నారు. ప్రముఖుల రాకతో పుట్టపర్తి అంతటా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. కాన్వాయ్ లు వెళ్తే మార్గంలో పటిష్ట నిఘాను ఉంచారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలను తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పుట్టపర్తి చేరుకున్నారు. అక్కడ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబుతో కలిసి సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం ప్రశాంతి నిలయంలో జరిగే శతజయంతి ఉత్సవాల్లో ముర్ము పాల్గొని ప్రసంగించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు.కాగా, రాష్ట్రపతి నిన్న తిరుమల శ్రీవారిని దర్శించుకున్న విషయం తెలిసిందే. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లారు. రాత్రికి రాజ్‌భవన్‌లో బస చేశారు. ఇవాళ ఉదయం ప్రత్యేక విమానంలో బేగంపేట నుంచి పుట్టపర్తికి చేరుకున్నారు. పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్‌లో ముర్ముకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు.

# అక్కడ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలి

ఈ నెల 25న జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు పవన్ కల్యాణ్‌కు శంకుస్థాపన చేయనున్నారు. రాజోలు నియోజకవర్గం కేశనపల్లిలో చనిపోయిన కొబ్బరి చెట్లను ఈ నెల 26న పరిశీలించనున్నారు. అనంతరం రైతులతో మాట్లాడనున్నారు. అదే రోజు శివకోటిలో పల్లె పండుగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఇక 29న కాకినాడ సిటీ, పిఠాపురం నియోజకవర్గాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టారు. జనసేన కమిటీల నిర్మాణం, కూర్పుపై కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం, కార్యక్రమాల నిర్వహణపై కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. పార్టీ కమిటీల నిర్మాణం, వాటి కూర్పుపై పార్టీ ముఖ్యులకు దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్.పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల మనోభావాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని పవన్ సూచించారు. ముఖ్యంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలమైన నేతలు ఉన్నారని పార్టీ హై కమాండ్ భావిస్తోంది. అక్కడ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం నిర్ణయించారు. అధినేత ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలను అనుసరించి వివిధ నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చిస్తోంది పార్టీ కేంద్ర కార్యాలయ బృందం. మరోవైపు పార్టీ శ్రేణులు అందిస్తున్న సూచనలను నమోదు చేస్తున్నారు జనసేన హై కమాండ్.మంగళ హారతి అయ్యిందా?' అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్'లో ప్రశ్నించారు.పేరు దిబ్బ ఊరు దిబ్బ అన్న చందంగా ప్రభుత్వ తీరు ఉన్నదని.. మీరు తెచ్చిన రెవెన్యూ సంస్కరణలు చెత్త సంస్కరణలని పేర్కొన్నారు. భూమి రిజిస్ట్రేషన్, ఇతర భూ సమస్యలతో ఆత్మహత్యయత్నాలకు పాల్పడుతున్న వరుస ఘటనల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న భూమి రిజిస్ట్రేషన్ చేయడం లేదని మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు పురుగుల మందు డబ్బాతో అన్నదమ్ములు ఆందోళనకు దిగారని.. నిన్న భూమి రిజిస్ట్రేషన్ చేయడం లేదని నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం చేశారని పేర్కొన్నారు.ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదని.. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతామని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన రేవంత్‌రెడ్డి.. పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసీల్దార్ కార్యాలయాల వద్ద, కలెక్టరేట్ల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ధరణిపై అడ్డగోలుగా మాట్లాడి గొప్పగా తెచ్చిన భూ భారతి భూముల సమస్యలు పరిష్కరించడంలో ఎందుకు విఫలమైందని నిలదీశారు. నెలలు గడుస్తున్నా సాదాబైనామా దరఖాస్తుదారులు ఎందుకు పరిష్కరించడం లేదని.. కొత్తగా అప్లికేషన్ పెట్టుకోవడానికి ప్రభుత్వం ఎందుకు వెసులుబాటు కల్పించడం లేదని ప్రశ్నించారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం ఇదని.. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహమని విమర్శించారు. 'ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయి? ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైంది?' అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మేల్కొని, పెండింగ్‌లో ఉన్న భూ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా నివారించాలని డిమాండ్ చేశారు.

# ఇంత జరుగుతున్నా సబిత ఇంద్రారెడ్డి స్పందించకపోవడం దారుణం

సబితా ఇంద్రారెడ్డి అనుచరులు కబ్జాలకు పాల్పడుతున్నారని, కానీ హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని ఆమె నిలదీశారు. మున్ముందు ఈ కబ్జాలకు సంబంధించి పూర్తి వివరాలను హైడ్రాకు సమర్పిస్తామని, వారు ఏం చర్యలు తీసుకుంటారో చూస్తామని అన్నారు. హైడ్రా ప్రత్యేకంగా సర్టిఫైడ్ ఏజెన్సీగా ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు.కబ్జాలకు సంబంధించిన వివరాలను హైడ్రాకు ఇస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వెళతారేమోనని ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు, ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తనకు తెలిసిందని ఆమె అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనకు సంబంధించిన వీడియోను కవిత సోషల్ మీడియాలో షేర్ చేశారు.తన పోస్టులో గ్రామీణ బలం మరియు పట్టణ ఆకాంక్షల సమ్మేళనంతో కూడిన రంగారెడ్డి జిల్లా తెలంగాణ పురోగతిలో కీలకపాత్ర పోషించిందని పేర్కొన్నారు. జాగృతి జనంబాట ప్రయాణంలో రైతులు, రోజువారి వేతన జీవులు, యువత మరియు మహిళలను విన్న కథలు దృఢ సంకల్పం, దీర్ఘకాలిక నిర్లక్ష్యాన్ని ప్రతిబింబించాయని తెలిపారు. అన్నీ ఉన్నప్పటికీ రంగారెడ్డి జిల్లా ఇప్పటికీ సరైన వాటా కోసం ఎదురుచూస్తోందని అభిప్రాయపడ్డారు. సామాజిక తెలంగాణ నిర్మాణంలో భాగంగా దానిని అందించడానికి తాను కృషి చేస్తానని చెప్పారు.జనం కోసమే జాగృతి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనం బాట నిర్వహిస్తున్నట్లు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు.తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత శుక్రవారం ఎల్బీనగర్ లోని ఓ హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో విధ్వంసానికి పాల్పడ్డాయన్నారు. తెలంగాణ కొందరిది అయిందని, తెలంగాణ ప్రజలందరికీ చెందాలన్నారు. 19 సంవత్సరాలుగా తెలంగాణ జాగృతి ప్రజల మధ్య ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఉండాలని, తెలంగాణ వీరుల పాఠాలను స్కూల్ బుక్స్ ల్లో చేర్చడానికి తెలంగాణ జాగృతి కొట్లాడిందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మానవ వనరుల అభివృద్ధి పేరుతో స్కిల్స్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసిన సంస్థ తెలంగాణ జాగృతి అని, దీనివల్ల వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ల గురించి జాతీయస్థాయిలో కొట్లాడిన సంస్థ తెలంగాణ జాగృతి అన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకోపోవడానికి జాగృతి పనిచేస్తుందని తెలిపారు. బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి జనం బాట ముఖ్య ఉద్దేశం ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం వద్దకు తీసుకు వెళ్ళడమేనని చెప్పారు. రంగారెడ్డి జిల్లా పేరుకే పెద్ద కానీ క్షేత్రస్థాయిలో సరైన ఫలితాలు ప్రజలకు అందలేదని, జిల్లాలో ఉన్న జిల్లాలో ఉన్న వాళ్ళకి ఎలాంటి లాభం అందలేదన్నారు. ఫ్యాక్టరీల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, దీని గురించి జాగృతి కొట్లాడుతుందన్నారు.రంగారెడ్డి జిల్లాలో 64 చెరువులు ఉండగా, అందులో సుమారు 10 నుంచి 12 శాతం చెరువులు కబ్జాకు గురి అయ్యాయని ఆరోపించారు. హైడ్రా ముసుగులో పేదవాళ్లని విల్లగొట్టడం మాత్రమే ప్రభుత్వ పని అని విమర్శించారు. చెరువుల కబ్జాపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ట్రిబుల్ ఆర్ బాధిత రైతులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వద్దకు తీసుకెళ్లి రీ సర్వే చేయాలని కోరుతామని, వీలైతే అలైన్మెంట్ మార్పుపై కోర్టు కూడా వెళతామని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గం లో రావిర్యాల చెరువు మంత్రాల చెరువును సబితా ఇంద్రారెడ్డి అనుచ కబ్జాకు పాల్పడుతున్నారని, ఈ విషయంపై హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎల్బీనగర్ లో డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. భూదాన్ భూములపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి భూములను కాపాడాలన్నారు.

# రైతన్న నీకోసం కార్యక్రమం పై వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ






**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు వ్యవసాయ శాఖ అధికారుల తో రైతన్న నీకోసం కార్యక్రమం పై జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సమీక్ష సమావేశం నిర్వహించారు నవంబర్ 24 నుంచి 29వ తారీకు వరకు ఆరు రోజులు అన్ని గ్రామాల్లో పూర్తిగా రైతుల కుటుంబాలని కలిసి వారి యొక్క వ్యవసాయ విధానాలు పాటించవలసిన మెరుగైన పద్ధతులపై సమీక్ష నిర్వహించి వారికి ప్రభుత్వ నుంచి వచ్చే ప్రయోజనాలు రైతులకు దిగుబడి రావడానికి అభ్యుదయ వ్యవసాయం చేయడానికి కావలసిన సూచనలు చేస వారి సమస్యల్ని తెలుసుకొని నమోదు చేసి ఉన్నతాధికారికి నివేదించే ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ పెద్దాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు దైవకుమార్ కోరుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు శశిబిందు నియోజకవర్గ 4 మండలాల వ్యవసాయ అధికారులు, జగ్గంపేట ఉద్యాన శాఖ అధికారిని ఉద్యాన శాఖ అధికారిని పాల్గొన్నారు. రోజుకి 90 వ్యవసాయ కుటుంబాలను ప్రతి గ్రామాల్లోనూ కలిసి ఆరు రోజులు ఆ విధంగా 540 వ్యవసాయ కుటుంబాలను ఆ గ్రామంలో పూర్తిగా వ్యవసాయ చర్చ జరిపి ఆ నివేదికలను యాప్లో పంపించి వారికి కావాల్సిన వసతులు ఇతర సహాయాన్ని నమోదు చేసుకుని దానిపై నివేదిక తయారు చేయాలి మూడో తేదీన ఈ విధంగా సేకరించిన గ్రామ వివరాలతో సమీక్ష నిర్వహించి సంగ్రాహక నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు రైతు సేవ కేంద్రం అధికారి నివేదించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్ని గ్రామాలకు 4 మండలాల్లో జరిగేవి ప్రతిరోజు సమీక్షిస్తానని దానికి తగ్గట్టుగా వ్యవసాయ శాఖతోపాటు ఉద్యాన శాఖ పశుసంవర్ధక శాఖ శరికల్చర్ అధికారులు అందరూ పాల్గొని రైతులకు సత్ఫలితాలు వచ్చే విధంగా సహాయపడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేటమండల టిడిపి అధ్యక్షులు జీనుమణిబాబు, నాలుగు మండలాల అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఎస్ నరసింహ, శ్రీలక్ష్మి, సుధా మాధురి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పలనాటి వీరారాదనోత్సవంలో కోడిపోరు

**రాచగావు, రాయబారం, మందపోరు, కోడిపోరు, కల్లిపాడు**

**వీరాచారి పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ**









**పుల్లల చెరువు నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** పల్నాటి కారంపూడి వీరారా వధనోత్సవం మహొత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కథనంలో పలనాటి వీరన్న కథనాలని కళ్ళకు కట్టినట్టు కథలు కథలు గా వినిపించారు. ఈ వీరారాద నోత్సవలో ఎక్కడెక్కడ నుంచో కొన్ని జిల్లాల వారు ఏళ్ల తరబడి కారంపూడి వీరారాదనోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారంపూడి పలనాటి వీరాచారి పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ మాట్లాడుతూ. 900 ఏళ్లకు పైగా ప్రతిఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్నాటి వీరారాధన ఉత్సవాలు రాచగావుతో బుధవారం ప్రారంభమయ్యాయి ఐదురోజులపాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో చరిత్రను పరిశీలిస్తే%౯%మినీ మహాభారతంగా పిలవబడే అలనాటి పలనాటి యుద్ధం సుమారు 1178 నుండి 1182 వరకు జరిగినట్లు చరిత్ర చెబుతోంది. 11వ శతాబ్దంలో చోళులు మధ్యప్రదేశ్ నుండి వచ్చి ఇక్కడ వేలనాడు అనే సామ్రాజ్యాన్ని స్థాపించారు. ఈ వేళనాడును అనుగురాజు అనే రాజు పరిపాలిస్తూ ఉండేవాడు. నేటి పలనాడు కూడా ఆనాటి వేళనాడులోనే ఉంది. అనుగురాజుకు తెలుగు రానందున దొడ్డ నాయుడును మంత్రిగా నియమించుకొని రాజ్యాన్ని పరిపాలిస్తుండేవారు. దొడ్డ నాయుడు కుమారుడే బ్రహ్మనాయుడు. అణుగురాజుకు ముగ్గురు భార్యలని ఈయనకు సంతానం లేనందున దొడ్డ నాయుడు కుమారుడైన బ్రహ్మనాయుడుని దత్తత తీసుకున్నాడని, కొన్నేళ్లకు అనుగురాజు కూడా సంతానం కలిగినట్లు చరిత్ర. నాటి పల్నాటి రాజ్యంలో మాచర్ల,గురజాల, కారంపూడి ప్రాంతాలుండేవి. అనుగురాజు కుమారులైన నలగామరాజు, మలిదేవరాజు రాజ్యపాలనలో బ్రహ్మనాయుడు మంత్రిగా ఉండేవాడు. అదే సమయంలో మరో మంత్రిగా నాగమ్మను కూడా నియమించారు. నాగమ్మ మంత్రి అయిన నాటి నుండి రాజ కుటుంబంలో మనస్పర్ధలు ఏర్పడి రెండు రాజ్యాలుగా విడిపోయినట్టు చరిత్ర చెబుతోంది. గురజాల రాజ్యాన్ని నల్లగామరాజు పరిపాలిస్తుండగా ఈ రాజ్యానికి మంత్రిగా నాయకురాలు నాగమ్మ, మాచర్ల రాజ్యాన్ని మలిదేవరాజు పరిపాలిస్తుండగా ఈ రాజ్యానికి బ్రహ్మనాయుడు మంత్రిగా ఉండేవారు. నిత్యం ద్వేషాలతో రగిలిపోయే దాయాదులు కయ్యానికి కాలుదువ్వుకునేవారు. బ్రహ్మనాయుడు ఆనాడే కుల వివక్షతను వ్యతిరేకించాడు. నేటికీ చాపకుడుగా పిలవబడే సహపంక్తి భోజనాన్ని మనుషులందరు సమానమని బ్రహ్మనాయుడు ఆనాడే ఏర్పాటు చేశాడు. దళితుడైన కన్నమదాసును సైన్యాధ్యక్షుడుగా నియమించాడు. మని దేవరాజు రాజ్యాన్ని కూడా ఎలాగైనా సేజిక్కించుకోవాలని నాయకురాలు నాగమ్మ కోడిపందాల పెట్టాలని పురికొల్పింది. కోడిపందాలలో ఓడిపోయిన వారు ఏడేళ్లు రాజ్యాన్ని వదిలి వెళ్లాలని షరతుతో దయాదులు కోడిపందాలకు దిగారు. కోడిపందాలకు నాడు నాయకురాలు నాగమ్మ పన్నిన పన్నాగం వలన బ్రహ్మనాయుడు కోడి ఓడిపోవడంతో మలిదేవరాజు, బ్రహ్మనాయుడు రాజ్యాన్ని వదిలేసి అడవి బాట పట్టారు. ఏడేళ్ల అరణ్యవాసం పూర్తి చేసుకున్న తరువాత రాజ్యాన్ని మాకు అప్పగించాలని మలిదేవరాజు దగ్గర బంధువైన అలరాజును రాయబారానికి పంపడంతో అలరాజును నాయకురాలు నాగమ్మ చంపిస్తుంది. దీంతో యుద్ధం తలెత్తినట్లు చరిత్ర చెబుతుంది. జీవనదిగా పిలవబడే నాగులేరు పక్కనగల నేడు వీర్ల దేవాలయంగా పిలవబడే వీర్ల గుడి ఆవరణలో నాలుగేళ్లపాటు సాగిన పలనాటి యుద్ధంలో అనేకమంది మరణించారు. బ్రహ్మనాయుడు బంధువులు 66 మంది కూడా యుద్ధంలో మరణించడంతో బ్రహ్మనాయుడు వైరాగ్యం చెంది గుత్తికొండ బిలానికి వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. ఈ 66 మందికి గుర్తుగా 66 శివ లింగాలను వీర్ల దేవాలయంలో ప్రతిష్టించారని చెబుతుంటారు. నాయకురాలు నాగమ్మ కూడా యుద్ధం అనంతరం వైరాగ్యంతో తపోవనంకు వెళ్ళినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. నాడు జరిగిన పరిణామామంతటిని ప్రపంచానికి తెలియజేయాలని యుద్ధం జరిగిన ప్రదేశంలోనే బ్రహ్మనాయుడు వీరాచరపీఠం ఏర్పాటు చేసి ఆ పీఠానికి పిడుగు వంశస్తులను అధ్యక్షులుగా నియమించాడు. నాడు యుద్ధంలో జరిగిన ప్రతి ఘట్టాన్ని మహొత్సవాల రూపంలో నేటికీ ఆచరిస్తూ ఉన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా యుద్ధం చేసిన యుద్ధ వీరులను స్మరించుకుంటూ యుద్ధంలో ఉపయోగించిన ఆయుధాలను పూజిస్తూ ప్రతిష్టాత్మకంగా పల్నాటి వీరుల ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ప్రపంచంలో యుద్ధ వీరులను స్మరించుకుంటూ రోమ్ నగరం, కారంపూడిలో మాత్రమే పలనాటి ప్రాంతంలో కార్తీక మాసం చివరలో అమావాస్య రోజున ప్రారంభమయ్యే ఉత్సవాలు ఐదు రోజులపాటు నిర్వహిస్తుంటారు. రాచగావు, రాయబారం, మందపోరు,కోడిపోరు, కల్లిపాడు ఇలా ఐదు రోజులు పాటు ఐదు రోజుల విశిష్టతను తెలియజేస్తూ ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ఆంధ్ర రాష్ట్రంలో 14 రాష్ట్రాల్లో ఉన్న వీరాచారవంతులకు ఆహ్వానం పంపారు. ఇప్పటికే పోతురాజుకు నూట ఒక్క పోగులతో ఆనకట్ట కట్టి ఉత్సవ ప్రక్రియను బుధవారం మొదలుపెట్టారు. కారంపూడిలో నాడు రాజులు నిర్మించిన కోట బురుజు, శంకుతీర్థ మండపం, కన్నమనీయుడు మేడ, నామ తీర్థ మండపం, వీర్ల అంకాలమ్మ దేవాలయం, వీర్ల గుడి ఆవరణలో కాలభైరవ దేవాలయం, కల్లిపోతురాజు మండపం, అంకాలమ్మ ముగ్గు, బ్రహ్మనాయుడు పులి జూదం నేటికీ చెరిగిపోని వారి ఆనివాళ్లుగా ఉండటం విశేషం. అని ఆయన అన్నారు. ఈ ఉత్సవాల్లో 14 రాష్ట్రాల్లో ఉన్న వీరాచారవంతులు పాల్గొంటారు.

# ఘనంగా బుచ్చి సీతాయమ్మ మహారాణి బహద్దర్ 190వ వర్ధంతి వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**

**సత్రం చైర్మన్ చంద్రమౌళి ఆధ్వర్యంలో**

**పలు సేవా కార్యక్రమాలు**







**ప్రత్తిపాడు నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో శ్రీ రాజా వత్సవాయి బుచ్చి సీతాయమ్మ మహారాణి బహద్దర్ 190వ వర్ధంతి వేడుకలు సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన నాయకులు మేడిశెట్టి బాబి హాజరయ్యారు.ఈ సందర్భంగా సత్రం చైర్మన్ చంద్రమౌళి ఆధ్వర్యంలో ముందుగా మహారాణి బుచ్చి సీతాయమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే సత్యప్రభ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నూతన కమిటీ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం సుమారు 400 వందల మంది వృద్ధులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్రం వారు ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ చేసారు.అనంతరం మహారాణి సత్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రజాహితం కోరి సేవా కార్యక్రమాలు చేసిన వారు బుచ్చి సీతాయమ్మ మహారాణి వారిలా చరిత్రలో నిలిచిపోతారని,ఆమె 190వ వర్ధంతి రోజున పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.రాజా బహద్దర్ కుటుంబ సభ్యులు మన ప్రాంత ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమైనవని,వారి సేవా త్యాగాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు పర్వత సురేష్,బద్ది రామారావు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,లెక్కల రాము,కూటమి నాయకులు వీర్ల సూరిబాబు,బొమ్మిడి సత్తిబాబు,రాజాల చిట్టిబాబు, పోలం చిన్నా,పసగడుగుల రమణ,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్,యిటంశెట్టి సూర్య భాస్కర్,యువ నాయకులు సాదనాల లక్ష్మిబాబు,గవిరెడ్డి గురునాథ్,రౌతు శివ,గాబు శివ,జ్యోతుల శివ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరు నుండి ఉప్పలపాడు వెళ్లే మార్గం పోలవరం కాలువ గట్టుపై వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ






**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు, జ్యోతుల నవీన్ దంపతులు ముఖ్య అతిధులుగాసుబ్రహ్మణ్యేశ్వర స్వామి శిలా మూర్తి ప్రతిష్ట మహోత్సవం**



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ, శిలా మూర్తి ప్రతిష్టాపన ఆహ్వాన పత్రం అందించిన ఆహ్వాన కమిటీ సభ్యులు పాలచర్ల మంగారావు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, కందుల వీరబాబు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండేపల్లి మండలం తాళ్లూరు నుండి ఉప్పలపాడు వెళ్లే మార్గంలో పోలవరం కాలవ గట్టు పక్కన శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 18 అడుగుల విగ్రహ ఆవిష్కరణ, శిలా మూర్తి ప్రతిష్ట మహోత్సవం అక్టోబర్ 26వ తేదీ బుధవారం ఉదయం 9:15 నిమిషాలకు సీతానగరం మండలం చిన్న కొండే పూడి గ్రామకాపరస్తులు యనమదల నాగేశ్వరరావు పద్మ దంపతులచే విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కారనిర్వాక, సత్య సనాతన గోసంరక్షణ పరిషత్ అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ముఖ్య అతిథులుగా హాజరవుతారని కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనే తీర్థ ప్రసాదాల స్వీకరించి ఆ స్వామివారి కృపకు పాత్రులు అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాలచర్ల మంగారావు, కందుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందునూతన కంప్యూటర్ల ప్రారంభం








**శ్రీశైలం నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా10,కంప్యూటర్లను సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సమకూర్చడం జరిగింది. ఈ కంప్యూటర్లను కంప్యూటర్ ల్యాబ్ లో ప్రిన్సిపాల్ అధ్యక్షతన నేడు ప్రారంభించడం జరిగింది. ఈ కంప్యూటర్స్ వలన బీకాంకంప్యూటర్ అప్లికేషన్,బీఎస్సీ విద్యార్థులకు కంప్యూటర్ ఆధారిత వర్క్ చేసుకొనుటకు వీలు కలుగుతోంది . పూర్వ విద్యార్థులసహకారంతో కంప్యూటర్ ల్యాబ్ కు అవసరమైన ఫర్నిచర్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులిచెర్ల హుస్సేన్ భాష,తెలియజేశారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగాతెలియజేశారు.విద్యార్థిని, విద్యార్థులు ఈ ల్యాబ్ ను ఉపయోగించుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బుచ్చయ్య,కంప్యూటర్ అధ్యాపకురాలు డాక్టర్ ఎం. పద్మ, అధ్యాపకులు మహేశ్వర్ రెడ్డి, ఇందిరా ప్రియదర్శిని, సాహిదా,మీనాక్షి. డాక్టర్. కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొని కళాశాల డైరెక్టర్ నారాయణ భరత్ గుప్త కి ప్రత్యేక దన్యవాదాలు తెలియ జేశారు

## ఉత్తరకంచి గ్రామంలో భక్త జనప్రియ గోవిందా అంటూ శ్రీనివాసుని నామస్మరణ



**ప్రత్తిపాడు నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరకంచి గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పద్మావతిఅలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజాము నుండే భక్తులతో రద్దీగా మారింది. గోవిందా... భక్త జనప్రియ గోవిందా అంటూ శ్రీనివాసుని నామస్మరణ చేశారు. చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యతో తరలివచ్చిన భక్తులు ఏడు ప్రదక్షిణలు చేస్తూ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సత్య ప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి, అమ్మవారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు సత్యప్రసాద్ ఆచార్యులు మాట్లాడుతూ మార్గశిర మాసం మొదటి శనివారం ఎంతో ప్రత్యేకమైన రోజు అని తెలిపారు. స్వామివారిని భారీ ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. గ్రామానికి చెందిన దాసరి కృష్ణ కుటుంబ సభ్యులు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల భక్తులు అన్నదాన కార్యక్రమములో పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు.

## నెక్కంటి బుజ్జికి మాతృవియోగం



**ఆలమూరు, నవంబర్ 22(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం, పెదపళ్ళ గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు నెక్కంటి బుజ్జి తల్లి దివంగత నెక్కంటి రామారావు సతీమణి రామసీత కమల (84) శనివారం ఉదయం 5 గంటలకు అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె ఆరోగ్యం విషమించి కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామసీత కమల మరణవార్త తెలిసి రాజకీయ నాయకులు, ప్రముఖులు నెక్కంటి బుజ్జి నివాసానికి చేరుకుని ఆమెకు నివాళులు అర్పించారు.

## రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ యు14, యు17 కబడ్డీ పోటీలకు వై పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**యర్రగొండపాలెం నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అనీల్, 9వ తరగతి చదువుతున్న మహమ్మద్ నోమాన్ ఖాన్ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ కబడ్డీ పోటీలకు ఎంపికయిన సందర్భంగా పాఠశాల హెచ్.యమ్ యమ్.డి ఖాశీం అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో ఎంపికవ్వడం తల్లి,దండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని విద్యార్థుల ఎంపికకి కృషి చేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు టి.త్రినాథ్, మ్యాథ్యూ లను అభినందించారని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారని పి.డి టి.త్రినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సమాయత్తం కావాలి

**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**



**నాతవరం నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సమాయత్తం కావాలని జనసేన పార్టీ సర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం మండలంలోని ముఖ్య నాయకులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బాధ్యతల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరు జనసైనికులు పొత్తు ధర్మాన్ని పాటించాలని చెప్పారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తెలియజేయాలన్నారు. అలాగే జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కలిషి చేయాలని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించి పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. అందరు కలిసికట్టుగా ఉండి పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని, పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నాయకులు పైల వెంకటరమణ, మంగల భాస్కరరావు, పోలుపర్తి శ్రీనివాస్, బొడ్డు శేఖర్, రమణ, పర్ల లింగాలు, పొన్నం పోతురాజు, రెడ్డి నాయుడు, వర్రె నరసింహ, శివలంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ మార్ట్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముదునూరి మురళీ కృష్ణంరాజు



**ప్రత్తిపాడు, నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. శనివారం ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో నూతనంగా ప్రారంభించనున్న "ఎన్ " మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మురళి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన అంబటి భీమరాజు కుమార్తె మరియు స్వయం ఉపాధితో ఏర్పాటు చేసుకున్న ఎన్ మార్ట్ షాపును మురళి రాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి పొందేందుకు చిన్న తరహా పరిశ్రమల తో పాటు వ్యాపారాలను కూడా ఎంచుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సర్పంచ్ బెందుకుర్తి సుశీల అబ్బాయి,ఎంపీటీసీ నానిపల్లి చంటి,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,పోకనాటి వెంకటేశ్వరరావు,అంబటి భీమరాజు ,అంబటి గణేష్,అంబటి రవికిషోర్,బోడ భాను,మరియ, నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహణ

జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

ఎంపీడీవో సంజీవరావు ఏపీవో పి మోషే






**పుల్లల చెరువు నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల వలసలు నివారించేందుకు కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పిస్తుందని,ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ ఎంపీడీవో సంజీవరావు ఏపీఓ పి మోషే అన్నారు. శనివారం పుల్లల చెరువు మండలం ఐ టి వరం గ్రామం పంచాయతీ కార్యాలయంలో పుల్లల చెరువు టిడిపి పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు అధ్యక్షతనగ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంజీవరావు ఏపీవో పి మోషే మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో పారదర్శకత కోసమే ఈకేవైసీ,ముఖ హాజరు నూతన విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిందని తెలిపారు.మండలంలో మొత్తం 18900 జాబ్ కార్డులు ఉండగా ఇప్పటివరకు 82 శాతం ఈకేవైసీ పూర్తి చేసినట్లు చెప్పారు. ఇంకా ఈ కేవైసీ చేయించుకొని వారు త్వరగా ఈ కేవైసీ చేయించుకోవాలని చెప్పారు. నూతనంగా జాబ్ కార్డ్ అప్లై చేసుకోవాలనుకునే వారు జాబ్ కార్డ్ లో చేర్పులు మార్పులు చేయించుకోవాలనుకునేవారు చేయించుకోవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, ఏపీఓ మోషే, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, గ్రామపంచాయతీ కార్యదర్శి, సచివాల సిబ్బంది ప్రజలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు సి ఐ సూర్య అప్పారావు



**ఏలేశ్వరం నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం ద్విచక్ర వాహనదారులు ప్రభుత్వ నియమాలు తప్పక పాటించాలని సి ఐ సూర్య అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా యర్రవరం పోలీస ఔట్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. పలు ద్విచక్ర వాహనాల సంబంధించిన రికార్డులు పరిశీలిచారు, రికార్డులు సరిగా లేని పలు వాహనదారులకు ఫైన్ విధించారు. ఈ సందర్భంగా సీ ఐ సూర్య అప్పారావు వాహనాలు దారులకు నియమ నిబంధనలుపై అవగాహన కల్పించారు. మైనర్ లు బైక్, తదితర వాహనాలు నడప రాదని హెచ్చరించారు. అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు చేపడతామని అన్నారు.బైక్, మోపెడ్, ఏ ద్విచక్ర వాహనం అయినా హెల్మెట్ తప్పక వాడాలని అన్నారు. వాహనదారులు వాహన పత్రాలతో పాటు, లైసెన్సు, తప్పక కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సి ఐ హెచ్చరించారు.

# ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించాలి

జగ్గంపేట ఎస్సై రఘునాధరావు



**జగ్గంపేట, నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు సూచించారు. శనివారం జగ్గంపేట సెంటర్ లో ఎస్సై రఘునాధరావు వాహన తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనక కూర్చునే వ్యక్తి కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతీ ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలన్నారు. లైసెన్సు, ఆర్ సి, ఇన్సూరెన్స్ ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులను ఎస్సై రఘునాధరావు హెచ్చరించారు. హెల్మెట్ ధరించని, రికార్డులు సక్రమంగా లేని పలువురు వాహనదారులకు జరిమానా విధించారు.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సిఐటియు ఆందోళన...






**హయత్ నగర్ నవంబర్ 22. (అఖండభూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన లేబర్ కోర్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ ఆర్టీసీ డిపోల ముందు ప్లే కార్డులు, నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కిసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ వెంటనే నూతన లేబర్ కోడ్ల జీవోలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఆరోపించారు. వెంటనే జీవోలను రద్దుచేసి, కార్మిక హక్కుల కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. నాటి బ్రిటిష్ పాలకులపై పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను స్వదేశం ముసుగులో బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం దురదృష్టకరమణి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కిష్టయ్య, జిల్లా నాయకులు ముషం నరహరి, ఏబూసి నరసింహ, రాసురి బిక్షపతి, బిట్ర మూర్తి, తుమ్మల నర్సిరెడ్డి, చిట్యాల నర్సిరెడ్డి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, రాము, నగేష్, తదితరులు పాల్గొన్నారు....

# అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు సన్మానం...!!!



**చండూరు మండలం నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం బంగారిగడ్డ గ్రామానికి చెందిన సుంకరి కృష్ణ, యాదమ్మల కుమారుడు సుంకరి మహేష్ గాంధీజీ విద్యాసంస్థలలో పదవ తరగతి వరకు చదివి ఇటీవల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొంది, జనగామ ఆర్టిఏ ఆఫీస్ నందు విధులు నిర్వహిస్తున్న సందర్భంగా స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు సుంకరి మహేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తండ్రి ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తూ, కష్టపడి చదివించాడని, గ్రామీణ ప్రాంతంలో ఉండి, మంచి ఉద్యోగం సాధించిన సుంకర మహేష్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు...ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఇన్చార్జి ప్రిన్సిపల్ కందుల కృష్ణయ్య, పాలకూరి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# తల్లిదండ్రులను పట్టించుకోని కుమారుడికి గిఫ్ట్ డిడిని రద్దు చేసిన జిల్లా కలెక్టర్....



**వలిగొండ నవంబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ కందడి జనార్దన్ రెడ్డి (80) అనే వ్యక్తి 2024 సంవత్సరంలో తన కుమారుడికి 18 ఎకరాల 16 గుంటల భూమిని దాన పూర్వకంగా గిఫ్ట్ డిడి ఇచ్చారు. కానీ తనను చూడట్లేదని, తన బాగోగులు పట్టించుకోవట్లేదని కందడి జనార్దన్ రెడ్డి మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ ద పేరెంట్స్, సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007 లోని సెక్షన్ 23 ప్రకారం ఆ 18 ఎకరాల 16 గుంటల స్థలం డిప్యూటీని రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. సుదీర్ఘ వాదోపవాదాలు విన్న అనంతరం సీనియర్ సిటిజన్ అయిన తల్లిదండ్రులను చూసుకోవట్లేదని నిర్ధారణ కావడంతో 18 ఎకరాల 16 గుంటల భూమి గిఫ్ట్ డిడిని జిల్లా కలెక్టర్ రద్దు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, విస్మరిస్తే చట్టపకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మాదిగ హక్కుల దండోరా సాధారణ సమావేశం





**బెల్లంపల్లి నవంబర్ 22(అఖండ భూమి న్యూస):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సి కమ్యూనిటీ డా"బీ ఆర్.అంబేద్కర్ మినీ పంక్షన్ హాలులో శనివారం మాదిగ హక్కుల దండోరా నియోజకవర్గ అధ్యక్షుడు కల్లెపల్లి నవీన్ అధ్యక్షతన మాదిగ హక్కుల దండోరా సాధారణ సమావేశం జరిగినది.ఈ సమావేశానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేడ్ స్కూల్ ను అధికారులు సర్వే చేసిన కన్నాల ఏరియాలో లేదా ఎడ్యుకేషన్ హబ్ గా పిలువబడే గురజాల ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుందన్నారు.కొంతమంది ఎమ్మెల్యే అనుచరులమని చెప్పుకుంటూ కొందరు ఈ ఇంటిగ్రేడ్ స్కూల్ ను శాంతిఖని ఏరియాకు మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారని,ప్రచారం జరుగుతున్నదన్నారు.ఇది వారి స్వలాభం కోసం అక్కడ ఉన్న వారి భూముల విలువ పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.కానీ సింగరేణి యాజమాన్యం కొంత కాలంగా ఈ ఏరియాను ఓపెన్ కాస్ట్ చేయడానికి ఆ ప్రాంత ప్రజల నుండి అభిప్రాయ సేకరణ చేయడం జరిగినదని,అందువలన ఈ ప్రాంతం ఇంటిగ్రేడ్ స్కూల్ కు అనువైన ప్రాంతం కాదని ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా తెలియజేస్తుందన్నారు. అందువలన స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఈ యొక్క ఇంటిగ్రేడ్ స్కూల్ ను కన్నాల ఏరియాలో లేదా ఎడ్యుకేషన్ హబ్ గా పిలువబడే గురజాల ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని మాదిగ హక్కుల దండోరా విజ్ఞప్తి చేస్తోందన్నారు.అదేవిదంగా నిరుద్యోగ నిరుపేద యువతకు అర్థిక చేయూత కోరకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని,దాని కోసం నిరుద్యోగ నిరుపేద యువకులు అప్పు సప్పు చేసుకొని అప్లికేషన్ చేసుకోవడం జరిగింది.కానీ ఎన్నో ఆశలు పెట్టుకున్న యువత నిరాశ చెంది ఆర్థికంగా నష్టపోవడం జరిగిందన్నారు. అందువల్ల రాజీవ్ యూవ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కోళ్ల రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కుష్ణపెల్లి నారాయణ రాష్ట్ర నాయకులు, ఆకునూరి రాజ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి,గోగర్ల శేఖర్ జిల్లా అధికార ప్రతినిధి,కల్లెపెల్లి నవీన్ నియోజకవర్గ అధ్యక్షుడు,ఆరెపెల్లి రమేష్ పట్టణ గౌరవ అధ్యక్షుడు,సంగె సారయ్య పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాథరి భీమయ్య పట్టణ కార్యదర్శి,వేముల మల్లేష్ పట్టణ కార్యదర్శి,బొగె రాజయ్య పట్టణ ఉపాధ్యక్షుడు,ఎల్తురి సురేష్ పట్టణ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు...

# గీతన్నల రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి....

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు

వెంకటేష్ పిలుపు...




**ఆలేరు నవంబర్ 22. (అఖండభూమి న్యూస్):** నవంబర్ 28న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే గీత నల రణభేరి బహిరంగ సభకు కల్లుగీతా కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దూపటి వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్ లు అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు నాయకులతో కలిసి మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 28న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ సభకు వేలాది మంది గీతా కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభ అనంతరం నవంబర్ 29, 30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీతా కార్మికుల సమస్యలపై కులంకుశంగా చర్చించి, భవిష్యత్తు కార్యక్రమ రూపొందిస్తామని చెప్పారు. 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడిన కల్లుగీత కార్మిక సంఘం 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి, అనేక హక్కులను సాధించామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీతవృద్ధిపై ఆధారపడి జీవిస్తున్నాయని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గీత కార్మికుల సమస్యలపై పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఇచ్చిన మాట ప్రకారం గీతా కార్మికులకు 4 వేల రూపాయల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచి, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచాలను అందించాలని సూచించారు. పెండింగ్ ఎక్స్గ్రేషియాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్ల కోసం గీతా కార్మిక సంఘం ఉద్యమిస్తుందని తెలిపారు. గీత కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే గీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోరుకొప్పుల కిష్టయ్య, నల్లమాస తులసయ్య, సుదగాని పరుశరాములు, మిట్ట శంకరయ్య, ఉప్పలయ్య, అనీల్, గణేష్, శ్రీకాంత్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు...

# మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు...!!!

కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యం

గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాం

సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పుడు ధనిక రాష్ట్రం, లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారు కేసీఆర్ కుటుంబం

ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...







**మునుగోడు నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు..మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని,కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు..గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామని లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంది అందుకే ఇప్పుడు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. మహిళలకు ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ హరీష్ రావు అంటున్నారని, మాట తప్పడానికి కారణం ఎవరు ఈ రాష్ట్రం అప్పుల పాలవడానికి కారణం ఎవరు మొదట మీరు చెప్పండని ప్రశ్నించారు..రిటైర్మెంట్ అయిన ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మీరు అధికారం లో ఉన్నప్పుడు చేసిన పాపాలకు ఈరోజు మేము అనుభవిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర మొత్తం మీద చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన బిల్లుల అప్పులు 40 వేల కోట్లని, వీళ్ళు చేసిన అప్పులకు ప్రస్తుతం కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేని పరిస్థితి నెలకొందన్నారు..కెసిఆర్ టిఆర్ఎస్ వాళ్ళు చేసిన లూటి, మోసాలు, అవినీతి అధికార దుర్వినియోగం వల్ల ఈరోజు మనం బాధపడుతున్నప్పటికీ మహిళలు ఎవరు అధైర్య పడవద్దన్నారు.. రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని గతంలో ఉన్న ప్రభుత్వమ్ వంద రూపాయల చీరలు ఇచ్చిందని ఇప్పుడు మహిళలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని సంతోషంగా ఉండాలని ఎనిమిది వందల రూపాయల విలువ గల చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు మద్యం నియంత్రణ పై మహిళల హర్షం 2014 నుండి బెల్ట్ షాపులు గ్రామాలలో విచ్చలవిడిగా తయారయ్యాయని దానికి కారణం కేసీఆర్ అని అన్నారు... మద్యపాన నిషేధానికి నిన్ను వ్యతిరేకం కాదని, కానీ పొద్దంతా మద్యం తాగే విధానానికి వ్యతిరేకం అని మరోసారి స్పష్టం చేశారు.. ఉదయం నుండి సాయంత్రం వరకు పొద్దంతా పనిచేసుకొని సాయంత్రం పూట కొద్దిగా తాగాలే కానీ విచ్చలవిడిగా తాగొద్దని సూచించారు... ఇంటి యజమాని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, కుటుంబం ఆరోగ్యం ఉన్నప్పుడే చదువు విషయంలో ఉద్యోగ విషయంలో వ్యాపారం విషయంలో రాణిస్తారని అన్నారు... ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి మద్యం నియంత్రణపై మహిళలు చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు...ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి గారు,ఆర్డీవో శ్రీదేవి గారు, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి గారు, ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్ గారు, మహిళా సంఘాల గ్రూపు లీడర్లు పాల్గొన్నారు...

# అధికారుల నిర్లక్ష్యం నిండు ప్రాణం బలి

జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతారు.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలో గురువారం రాత్రి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఓ నిండు ప్రాణాలు బలైపోయింది. ఇటీవల కురిసిన భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల తెగిపోయిన రోడ్డు పక్కన గుంతలను తాత్కలికంగా మరమ్మత్తులు చేపట్టకపోవడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుని మృతి చెందాడాని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ తాత్కారికా మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆదేశాలను మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం చేయడంతో రోడ్డు పక్కన గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాజంపేట మండల కేంద్రానికి చెందిన పిట్ల పెంటయ్య (62) అనే వ్యక్తి బోరుగడ్డ ప్రాంతంలో తన వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో ప్రాథమిక ఆరోగ్య సమీపంలో రోడ్డు పక్కన గుంతలో సైకిల్ పై నుండి పడి తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు కుటుంభ సభ్యుల సమాచారం ఇవ్వడంతో వెంటనే కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు తరలించే క్రమంలోనే మృతి చెందినట్లు కుటుంబీకులు బంధువులు తెలిపారు. పిట్ల పెంటయ్య అంటే పేరు తెలియని వారు ఎవరూ ఉండరు చుట్టుపక్కల గ్రామాలకు సుపరిచితమైన సీనియర్ డ్రైవర్ ఆయన మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యం వల్లనే మృతి చెందాడని బంధువులు కుటుంబ సభ్యులు ఆరోపించారు. రోడ్డు మరమ్మతులు చేసి ఉంటే తన భర్త బ్రతికేవాడని అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తన భర్త మృతి చెందాడని కుటుంబానికి ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్






**ఆలేరు నవంబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన రేగోటి యువరాజ్, ఎస్ బి టైలర్ బాలరాజ్ లు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శనివారం నాడు కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అంతరం బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, నాయకులు కాసుల భాస్కర్, మేర సత్తయ్య, చింతకాయల అశోక్, ఆలేటి పాండు, జెట్ట సిద్దులు, గిరి ప్రసాద్, చింతకింది రేణుక, వేణుగోపాల్, ఎలగందుల ఉపేందర్, రాజశేఖర్, మోతే వెంకటేష్, తిరుపతి, గడ్డమీది సాయినాథ్, మొరిగాడి రాము, తదితరులు పాల్గొన్నారు....

# నేడు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

-ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో..

-లాటరీ పద్ధతిలో మహిళ రిజర్వేషన్ కల్పించుట కోసం..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ మండలంలోని 14 గ్రామ పంచాయితీలలో 142 వార్డు సభ్యులకు జరుగనున్న రెండవ సాధారణ ఎన్నికలు 2025 కు సంబంధించి అన్ని కేటాగిరీలలో స్త్రీలకు రిజర్వేషన్ కల్పించుట%ఖఖ% జీవో. ఎమ్మెస్. నెంబర్.46, 22-11-2025 ప్రకారం గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా వార్డు సభ్యులకు మహిళా రిజర్వేషన్ నిర్ణయించుటకు, ఆదివారం 10:30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షుల (ప్రతినిధుల) తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని సకాలంలో రాజకీయ పార్టీల నాయకులు సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో ఒక ప్రకటనలో కోరారు.

## ఆరోగ్య కేంద్ర నూతన భవనం ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్.....







**బీబీనగర్ నవంబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభోత్సవ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చీస్తీ, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

కార్మికుల హక్కులను హరించే కార్పొరేట్ అనుకూల విధానాలపై పోరాటం ఉధృతం చేస్తాం





**బెల్లంపల్లి నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిపట్టణంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 నల్ల చట్టాలని రద్దు చేయాలనీ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలియచేసిన చల్లూరి దేవదాస్ సీఐటీయూ బెల్లంపల్లి మండల కార్యదర్శి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ?కేంద్ర ప్రభుత్వం దేశంలోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల ప్రయోజనాలను పూర్తిగా దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈ కోడ్‌లు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా, కార్మికులను బానిసలుగా మార్చేందుకు ఉద్దేశించినవన్నారు.?ఈ కొడ్స్ సమ్మె చేసే హక్కు,ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు వంటి కీలకమైన కార్మిక హక్కులను ఈ కోడ్‌లు తీవ్రంగా పరిమితం చేస్తున్నాయన్నారు. ఈ కోడ్ ప్రకారం,300 మంది వరకు కార్మికులు ఉన్న సంస్థలకు ప్రభుత్వ అనుమతి లేకుండానే కార్మికులను తొలగించే (హైర్ %డ% ఫైర్) అధికారాన్ని యజమానులకు కట్టబెడుతోందన్నారు. ఇది ఉద్యోగ భద్రతకు పూర్తిగా విరుద్ధం. ?సామాజిక భద్రతా కోడ్ అసంఘటిత కార్మికులకు కేవలం పాక్షిక ప్రయోజనాలను మాత్రమే అందించి, అధికశాతం కార్మికులను సంక్షేమం నుండి దూరం చేస్తోంది.?రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను రోజుకు 8 గంటల నుండి 12 గంటల వరకు పెంచడానికి అనుమతిస్తున్నాయి.ఇది కార్మికుల ఆరోగ్యం, శ్రమను దోచుకోవడమే, అందువల్ల ?కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని,?రద్దు చేసిన 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని,లేదా కార్మికుల ప్రయోజనాలను కాపాడే విధంగా కొత్త చట్టాలను అన్ని ట్రేడ్ యూనియన్లతో చర్చించి రూపొందించాలన్నారు.?కార్మికులకు కనీస వేతనం నెలకు ?26,000 గా నిర్ణయించాలి.?ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సునార్కర్ తిరుపతి,ఎస్.సమ్మక్క,కే.అనురాధ,ఎం. సరోజినీ,ఎం,భాగ్యలక్ష్మి,బీ,సునీత,జీ. అరుణా తదితరులు పాల్గొన్నారు...

## డిసిసి అధ్యక్షులుగా నియమితులైన శ్రీ పున్న కైలాస్ నేత కు హార్థిక శుభాకాంక్షలు తెలిపిన : కురుపాటి గణేష్...!!!



**నల్గొండ జిల్లా నవంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులుగా నియమితులైన శ్రీ పున్న కైలాస్ నేత కు అధిష్టానం గుర్తించి వారికి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడం జరిగింది..వారి మీద ఎంతో నమ్మకంతో వారికి ఇవ్వడం జరిగింది... పున్న కైలాస్ నేతను మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన కురుపాటి గణేష్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు...

## గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై కదిలి రావాలి

కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష


24న రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ

48 గంటలపాటు జల సమర దీక్ష



**కర్నూలు ప్రతినిధి, నవంబర్ 22, (అఖండ భూమి న్యూస్):** దేశంలోనే అత్యంత వెనుకబడిన మన ప్రాంతానికి జీవనాడైన గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై ఈ నెల 24న జరగనున్న 'జల సమర దీక్ష'కు జిల్లా నలుమూలల నుండి ప్రజలు, రైతులు, యువత, విద్యార్థులు విస్తృతంగా కదిలి రావాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. శనివారం బిర్లా కాంపౌండ్‌లోని కేపిఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా, జిల్లాల నుండి హేమాహేమీలైన నేతలు ప్రాతినిధ్యం వహించినప్పటికీ దారిద్ర్య రేఖ కంటే దిగువననే ప్రజలు జీవనం సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు చూపుతున్న వివక్షకు వ్యతిరేకంగా జిల్లావాణిని బలంగా వినిపించే సమయం వచ్చిందని చెప్పారు. ఈ నెల 24న ఉదయం 9:30 గంటలకు రాజ్ విహార్ ఆర్టీసీ పాత డిపో నుండి ధర్నా చౌక్ వరకు రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం 48 గంటల జల సమర దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు ఆహ్వానాలు పంపినట్లు వెల్లడించారు. మన ప్రాంత అభ్యున్నతికి పార్టీ భేదాలు అన్నింటిని పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని శ్రీహర్ష కోరారు. ఈ కార్యక్రమంలో సినియర్ ప్రొఫెసర్ మన్సూర్ రహేమాన్, నౌషాద్, శ్రీనివాసులు, రామాంజనేయులు, ప్రేమ్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ డెలివరీ బాక్స్‌పై ఈ చిన్న గుర్తు ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు!




ఈ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ దాని అధిక-విలువైన ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి ప్రత్యేక రకమైన భద్రతా టేప్‌ను ఉపయోగిస్తోంది. ఈ టేప్‌పై చిన్న గులాబీ, ఎరుపు చుక్కలు ఉంటాయి. ఈ సాంకేతికత చాలా సురక్షితమైనది. ఎవరైనా ఎంత తెలివిగా పార్శిల్.. నేటి బిజీ జీవితంలో ఆన్‌లైన్ షాపింగ్ మన రోజువారీ అవసరంగా మారింది. కానీ, దానితో పాటు, మోసాలు, పార్శిళ్లను ట్యాంపరింగ్ చేసే కేసులు కూడా పెరిగాయి. ఖరీదైన మొబైల్స్ లేదా ఎలక్ట్రానిక్స్ ఆర్డర్ చేసి, సబ్బు లేదా ఇటుకలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఒక ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ తన ఉత్పత్తులను సురక్షితంగా ఉంచడానికి కొత్త, ప్రత్యేక సాంకేతికతను ఉపయోగిస్తోంది. ఇది మిమ్మల్ని మోసం నుండి రక్షిస్తుంది.

### ఈ చిన్న గుర్తు మీ భద్రతా కవచం:

ఈ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ దాని అధిక-విలువైన ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి ప్రత్యేక రకమైన భద్రతా టేప్‌ను ఉపయోగిస్తోంది. ఈ టేప్‌పై చిన్న గులాబీ, ఎరుపు చుక్కలు ఉంటాయి. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు

### ఈ భద్రతా టేప్ ఎలా పనిచేస్తుంది? రంగు మారే చుక్కలు:

ఎవరైనా పార్శిల్ తెరవడానికి ప్రయత్నిస్తే, ఈ చుక్కలు వెంటనే రంగు మారుతాయి. వేడికి కూడా గురవుతాయి. ఎవరైనా హీట్ గన్ లేదా ఏదైనా ఇతర వేడిని ఉపయోగించి పార్శిల్ తెరవడానికి ప్రయత్నించినప్పటికీ, రంగు మారే చుక్కలు స్పష్టంగా కనిపిస్తాయి. ఎవరో పార్శిల్‌ను ట్యాంపర్ చేశారని స్పష్టమవుతుంది. ఈ సాంకేతికత చాలా సురక్షితమైనది. ఎవరైనా ఎంత తెలివిగా పార్శిల్ తెరవడానికి ప్రయత్నించినా వీలుకాని పరిస్థితి ఉంటుంది. ఈ రంగు మారే చుక్కలు ట్యాంపరింగ్‌కు రుజువుగా మారవచ్చు.

### మోసాన్ని నివారించడానికి ఏమి చేయాలి?

మీ ఆన్‌లైన్ డెలివరీ బాక్స్‌లో అటువంటి గులాబీ లేదా ఎరుపు చుక్కలు కనిపిస్తే, పార్శిల్ తెరవడానికి ముందు ఈ క్రింది చర్యలు తీసుకోవడం తప్పనిసరి:

1. వీడియో చేయండి: పార్శిల్ తెరవడానికి ముందు దాని వీడియో చేయండి.
2. ట్యాంపరింగ్ జరిగితే తిరస్కరించండి: టేప్‌లోని చుక్కల రంగులో ఏదైనా మార్పు లేదా ఏదైనా ట్యాంపరింగ్ కనిపిస్తే, పార్శిల్‌ను అంగీకరించడానికి నిరాకరించండి.
3. కస్టమర్ సర్వీస్‌ను సంప్రదించండి: వెంటనే సంబంధిత ఆన్‌లైన్ షాపింగ్ కంపెనీ కస్టమర్ కేర్ సర్వీస్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయండి.

అప్పుడప్పుడు, మీకు ఖరీదైన ఆర్డర్ వచ్చినప్పుడల్లా, ముందుగా ఈ సెక్యూరిటీ టేప్‌లోని చుక్కలను తనిఖీ చేయడం మర్చిపోవద్దు. ఈ చిన్న గుర్తు మిమ్మల్ని పెద్ద మోసం నుండి కాపాడుతుంది.

# జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టే పతంజలి దివ్య ఔషదం! ఎలా వాడాలంటే..?




ఈ రోజుల్లో జుట్టు రాలడం చాలా సాధారణం. పతంజలి దివ్య కేశ్ కాంతి టాబ్లెట్లు, నూనె ఆయుర్వేద మూలికలతో తయారవుతాయి, ఇవి జుట్టు రాలడాన్ని నివారిస్తాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. అధ్యయనాలు 80 శాతం మందిలో జుట్టు రాలడం తగ్గిందని చూపించాయి. ఇది జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం ఒక సాధారణ సమస్యగా మారింది. చిన్న వయసులోనే ప్రజలు ఈ సమస్యతో బాధపడుతున్నారు. మానసిక ఒత్తిడి, ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం, హార్మోన్ల మార్పులు, కాలుష్యం కారణంగా ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. స్త్రీలు లేదా పురుషులు అయినా, జుట్టు రాలడం వల్ల ఆత్మవిశ్వాసం కూడా తగ్గుతుంది. జుట్టు రాలడాన్ని నివారించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి, ఇవి జుట్టు రాలడాన్ని ఆపుతాయని చెప్పుకుంటాయి, కానీ పతంజలి నుండి వచ్చిన ఆయుర్వేద ఔషధం జుట్టు రాలడాన్ని ఆపడంలో చాలా ప్రభావవంతంగా ఉందని నిరూపించబడిందని మీకు తెలుసా. జుట్టు రాలడం సమస్యను అధిగమించడానికి పతంజలి తయారుచేసిన ఔషధం ఆయుర్వేద మూలికలతో తయారు చేయబడింది. ఈ ఔషధం పేరు "పతంజలి దివ్య కేష్ టెల్, దివ్య కేష్ కాంతి టాబ్లెట్. ఇది జుట్టు మూలాలను బలోపేతం చేయడానికి, కొత్త జుట్టు పెరగడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. బ్రాహ్మి, ఆమ్లా, భ్రింగ్‌రాజ్, జటమాన్సి, అశ్వగంధ వంటి శక్తివంతమైన ఆయుర్వేద మూలికలను ఈ ఔషధంలో ఉపయోగించారు. ఈ మూలికలు జుట్టుకు పోషణ ఇవ్వడమే కాకుండా నెత్తిమీద రక్త ప్రసరణను పెంచుతాయి, ఇది క్రమంగా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. పతంజలి పరిశోధనా సంస్థ ఇటీవల నిర్వహించిన పరిశోధనలో, ఈ ఔషధాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించే వ్యక్తులను అధ్యయనం చేసినప్పుడు, ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పరిశోధనలో, 80 శాతం కంటే ఎక్కువ మంది జుట్టు రాలడం తగ్గినట్లు కనుగొనబడింది. కొన్ని సందర్భాల్లో, కొత్త జుట్టు పెరుగుదల కూడా కనిపించింది. పరిశోధన ప్రకారం, పతంజలి దివ్య కేశ్ కాంతి మాత్రలు, నూనెను 8 నుండి 12 వారాల పాటు నిరంతరం ఉపయోగించిన వ్యక్తుల జుట్టు నాణ్యతలో మెరుగుదల కనిపించింది, తల చర్మం ఆరోగ్యంగా మారింది.

### ఎలా ఉపయోగించాలి?

దివ్య కేశ్ టెల్- పడుకునే ముందు జుట్టు మూలాలపై మీ వేళ్లతో సున్నితంగా మసాజ్ చేసి రాత్రంతా అలాగే ఉంచండి. ఉదయం తేలికపాటి షాంపూతో కడగాలి. దివ్య కేష్ కాంతి మాత్రలు- డాక్టర్ సలహా మేరకు ప్రతిరోజూ ఒకటి నుండి రెండు మాత్రలు గోరువెచ్చని నీటితో తీసుకోండి.

### ఎవరికి ఎక్కువ ప్రయోజనం?

ఈ ఔషధం చాలా కాలంగా జుట్టు రాలడం సమస్యతో బాధపడుతూ, రసాయన ఉత్పత్తులను ఉపయోగించి అలసిపోయిన వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది జుట్టును వేర్ల నుండి పోషిస్తుంది, జుట్టును బలంగా, మందంగా, మెరిసేలా చేస్తుంది. మార్కెట్లో ప్రజలు ఈ ఔషధాన్ని చాలా ఇష్టపడుతున్నారు. చాలా మంది సోషల్ మీడియా, పతంజలి ప్లాట్‌ఫామ్‌లలో దీని మంచి ఫలితాలను పంచుకున్నారు. చాలా మంది వినియోగదారులు ఖరీదైన చికిత్సలను వదిలి ఈ ఆయుర్వేద ఔషధాన్ని తీసుకున్నప్పుడు, వారికి నిజమైన ఉపశమనం లభించిందని చెబుతారు.

# రేపు మార్కెట్లోకి వివో సరికొత్త 5జీ ఫోన్.. ఫీచర్లు ఇవే!

చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ వివో తన టీ4 సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను దేశీయ మార్కెట్లోకి తీసుకొస్తున్నది. ఇప్పటికే స్మార్ట్‌ఫోన్లను అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థ వివో టీ4 అల్ట్రా 5జీ పేరుతో ) యూజర్లకు పరిచయం చేసింది. 50 ఎంపీ కెమెరా, 5500 బ్యాటరీతో బడ్జెట్ ధరలో అందిచనుంది. దీనిని జూన్ 11న మధ్యాహ్నం 12 గంటలకు భారతదేశంలో విడుదల చేయనుంది. ఈ మొబైల్ ధర, ఫీచర్ల వివరాలు ఇవే.. వివో నుంచి వస్తున్న ఈ కొత్త ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల (16.94 సెంటీమీటర్లు) క్వాడ్-కర్వ్ డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. ఇందులో మీడియాటెక్ 9300ం చిప్‌సెట్‌ను ఉపయోగించింది. అదేవిధంగా ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్ 15 పై రన్ అయ్యే ఈ ఫోన్‌లో 3.1 స్టోరేజ్ అందుబాటులో ఉన్నాయి. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ సపోర్ట్‌తో 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 921 ప్రైమరీ కెమెరా, 50ఎంపీ 3ఎక్స్ పెరిస్కోప్ లెన్స్, 8ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా ఉన్నాయి. సెల్ఫీ ప్రియుల కోసం, ఈ ఫోన్‌లో 50% సెల్ఫీ కెమెరా ఉన్నాయి. ఇందులో 90%ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,500% బ్యాటరీ ఉండనుంది. అధికారికంగా ఇంకా వెల్లడించనప్పటికీ.. భారతదేశంలో వివో ధర దాదాపు రూ. 35 వేల లోపు ఉంటుందని తెలుస్తున్నది. గతంలో వివో 3 అల్ట్రా 5% మోడల్‌ను కూడా రూ.31,999కి ప్రవేశపెట్టింది. ఈ ఫోన్ ప్రముఖ ఈకామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌తోపాటు వివో ఇండియా ఈ-స్టోర్, ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లలో (ఆఫ్‌లైన్‌లో) అందుబాటులో ఉన్నది.




## ఆర్ఆర్ఎల్ఆర్, ఎంసీఎల్ఆర్‌లకు బ్యాంకర్ల కోత..

# దిగొస్తున్న లోన్ టెన్యూర్, ఈఎంఐల భారం



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవలి ద్రవ్యసమీక్షలో రెపోరేటును అర శాతం కోత పెట్టిన నేపథ్యంలో ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. గత వారం జరిగిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోను ఆర్బీఐ 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్‌లు రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఆర్ఎల్ఆర్) ఆధారిత రుణాలపై, మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్) ఆధారిత లోన్లపై వసూలు చేస్తున్న వడ్డీరేట్లకు 10 నుంచి 50 బేసిస్ పాయింట్లదాకా కత్తెర వేశాయి.

### బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ) తమ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. తగ్గిన వడ్డీరేట్లు ఈ నెల 7 నుంచే వర్తిస్తాయని ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ తెలిపింది. కాగా, ప్రస్తుతం బీవోబీ ఆర్ఆర్ఎల్ఆర్ 8.15 శాతంతో మొదలవుతున్నది.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ ఎంసీఎల్ఆర్ అన్ని కాలపరిమితులపై 10 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఈ నెల 7 నుంచే తగ్గిన వడ్డీరేటు అమల్లోకి వచ్చింది. దీంతో ఎంసీఎల్ఆర్ ఆధారంగా రుణాలు తీసుకున్న రుణగ్రహీతలకు ఈ నిర్ణయం లాభిస్తుంది. కాగా, ప్రస్తుతం ఓవర్‌నైట్, నెల ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉన్నాయి. ఇదిలావుంటే ఆర్ఆర్ఎల్ఆర్‌నూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 50 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయి. దీని ఆధారంగా రుణాలు తీసుకున్నవారికి వచ్చే నెల నుంచి ఈ లాభం అందనున్నట్టు తెలుస్తున్నది.

### పంజాబ్ నేషనల్ బ్యాంక్

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ఆర్ఆర్ఎల్ఆర్ 50 బేసిస్ పాయింట్లదాకా తగ్గింది. సోమవారం నుంచే ఇది అమల్లోకి వచ్చింది. దీంతో గృహ రుణాలపై వడ్డీరేటు 7.45 శాతం నుంచి మొదలవుతుండగా, వాహన రుణాలపై 7.80 శాతం నుంచి ప్రారంభమవుతున్నది.

### యూకో బ్యాంక్

అన్ని రకాల టెన్యూర్స్‌పై యూకో బ్యాంక్ ఎంసీఎల్ఆర్ తగ్గింది. తగ్గిన వడ్డీరేట్లు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయని ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. నెల ఎంసీఎల్ఆర్ 8.35 శాతానికి, ఓవర్‌నైట్ 8.15 శాతానికి, 3 నెలలు 8.50 శాతానికి, 6 నెలలు 8.8 శాతానికి, ఏడాది ఎంసీఎల్ఆర్ 9 శాతానికి దిగొస్తున్నాయి. అయితే సోమవారం నుంచే ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గించినట్టు బ్యాంక్ వెల్లడించింది. ప్రస్తుతం ఇది 8.30 శాతంగా ఉన్నది.

### బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ) ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. తగ్గించిన వడ్డీరేటు ఈ నెల 6 నుంచే అమల్లోకి వచ్చిందని ఈ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ తెలిపింది.

### కరూర్ వైశ్యా బ్యాంక్

6 నెలల ఎంసీఎల్ఆర్‌ను 10 బేసిస్ పాయింట్లు, ఏడాది ఎంసీఎల్ఆర్‌ను 20 బేసిస్ పాయింట్లు కోతపెట్టి 9.80 శాతానికి తీసుకొచ్చింది ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ కరూర్ వైశ్యా బ్యాంక్. కొత్త వడ్డీరేట్లు ఈ నెల 7 నుంచే అమల్లోకి వచ్చాయి.

### ఆర్ఆర్ఎల్ఆర్ అంటే?

రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఆర్ఎల్ఆర్) ఆర్బీఐ రెపోరేటు ఆధారంగా ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్ల (ఈబీఎల్ఆర్)లో ఆర్ఆర్ఎల్ఆర్ కూడా ఒకటి.

### ఎంసీఎల్ఆర్ అంటే?

మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్)ను ఆర్బీఐ మార్గదర్శకాలను అనుసరించి బ్యాంకులే నిర్ణయిస్తాయి. దీన్ని ఇంటర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఐబీఎల్ఆర్)గా కూడా పరిగణిస్తారు. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి, అందుబాటులో ఉన్న నిధులు, వాటికయ్యే ఖర్చులపై ఈ వడ్డీరేటు ఆధారపడి ఉంటుంది.



## పాన్ ఇండియా 'సుడిగాడు'లో యానిమల్...!


అల్లరి నరేష్ హీరోగా రూపొందిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత రెండు వారాలుగా అల్లరి నరేష్ ఈ సినిమా ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా విడుదలై, ప్రమోషన్ కార్యక్రమాలు పూర్తి అయిన తర్వాత వచ్చే వారం నుంచి కొత్త సినిమా షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లుగా నరేష్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. కామెడీ సినిమాల కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు అల్లరి నరేష్ ఈ సినిమాతో థ్రిల్ చేసేందుకు వచ్చాడు. 12ఎ రైల్వే కాలనీ సినిమా హార్రర్ థ్రిల్లర్ అంటూ మొదటి నుంచి చెబుతూ వచ్చారు. పొలిమేర వంటి విభిన్న చిత్రాలను ప్రేక్షకులకు అందించిన అనిల్ రాసిన కథతో ఈ సినిమా రూపొందింది. నాని కాసర్గడ్డ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించడం ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ విషయం. ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! అల్లరి నరేష్ హీరోగా 12ఎ రైల్వే కాలనీ... 12ఎ రైల్వే కాలనీ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్న అల్లరి నరేష్ ప్రమోషన్ కార్యక్రమాల్లో చాలా యాక్టివ్‌గా కనిపించాడు. గత కొంత కాలంగా చాలా స్లోగా సినిమాలు చేస్తూ వచ్చిన అల్లరి నరేష్ ఇక ముందు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద దడదడలాడిస్తాను అంటూ ప్రమోషన్ కార్యక్రమాల్లో, ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. ప్రేక్షకులు కోరుకున్నట్లుగా కామెడీ సినిమాలతో పాటు, అన్ని తరహా సినిమాలు, పాత్రలు చేయడం ద్వారా బిజీగా ఉంటాను అని హామీ ఇచ్చాడు. ముఖ్యంగా ఈ సినిమా ప్రమోషన్ సమయంలో అల్లరి నరేష్ ప్రముఖంగా సుడిగాడు సినిమా సీక్వెల్ గురించి స్పందించాడు. సుడిగాడు 2 సినిమాను చేయాలి అనేది చాలా కాలంగా అనుకుంటున్నామని చెప్పుకొచ్చాడు. ఇప్పటికే స్క్రిప్ట్ చర్చల దశలో ఉందని, దాదాపుగా 16 నెలల పాటు సుడిగాడు స్క్రిప్ట్ పై వర్క్ జరిగినట్లు అల్లరి నరేష్ చెప్పుకొచ్చాడు. వచ్చే ఏడాది సుడిగాడు 2 ఉండవచ్చు అని అల్లరి నరేష్ చెప్పారు. గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..! సుడిగాడు సినిమా కథ విషయంలో... గతంలో ఒక వ్యక్తి సోషల్ మీడియాలో సౌత్ ఇండియన్ సినిమాల సీన్స్‌కు లాజిక్ ఉండదు అనే ఉద్దేశంతో సుడిగాడు సినిమాలోని ఒక సీన్ ను షేర్ చేయడం జరిగింది. అప్పుడు చాలా మంది అది ఒక పేరడీ మూవీ అని, దాన్ని లాజికల్‌గా చూడకూడదు అంటూ చెప్పడంతో ఆయన ఆ ట్వీట్‌ను డిలీట్ చేశాడు. సుడిగాడు సినిమాలో ఉండే పేరడీని నార్త్ ఇండియన్స్ అర్థం చేసుకోలేదు. అందుకే పాన్ ఇండియన్ సినిమాలు, ఉత్తరాదిన హిట్ అయిన సినిమాలను పేరడీ చేస్తూ కచ్చితంగా సుడిగాడు 2 ఉంటుంది అని అల్లరి నరేష్ అన్నాడు. దాంతో వారికి అప్పుడు కచ్చితంగా సుడిగాడు సినిమా యొక్క పేరడీ అర్థం అవుతుంది అన్నట్లుగా అల్లరి నరేష్ వ్యాఖ్యలు చేశాడు. సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..? అల్లరి నరేష్ సుడిగాడు ఎప్పుడు..? 2012లో వచ్చిన సుడిగాడు సినిమా కథ చాలా విచిత్రంగా, వింతగా ఉంటుంది. ఇలాంటి కథతో సినిమా తీస్తారా అనే అనుమానం కలిగే విధంగా ఉంటుంది. ఏ మాత్రం లాజిక్ లేకుండా, కేవలం కామెడీ ప్రధానంగా సాగే సుడిగాడు సినిమాను ఇప్పటి తరం ప్రేక్షకులు ఏమేరకు ఆదరిస్తారు అనేది అనుమానమే. ఎందుకంటే ప్రస్తుతం కాలం పూర్తిగా మారింది, జెనరేషన్‌కు తగ్గట్లుగా కథలు, సినిమాలు రావాల్సిందే. పాత మూస పద్దతిలో వచ్చే సినిమాలకు ప్రేక్షకుల నుంచి తిరస్కరణ తప్పడం లేదు. అందుకే సుడిగాడు 2 సినిమాను తీసుకు వచ్చి, అప్పటి మాదిరిగానే విచిత్రమైన, వింత లాజిక్ లేని కథను తీసుకు వస్తే జనాలు ఆదరిస్తారా అనేది అనుమానమే. అయితే ప్రయోగాత్మకంగా మీడియం బడ్జెట్ లేదా లో బడ్జెట్‌లో సినిమాను తీస్తే ఒక వర్గం ప్రేక్షకులు అయినా చూసినా పెద్దగా ఇబ్బంది లేదు. కనుక సుడిగాడు 2 సినిమా విషయంలో అన్ని విధాలుగా జాగ్రత్తలు అవసరం అనేది విశ్లేషకుల అభిప్రాయం. మరి అల్లరోడు ఫైనల్‌గా ఏ కథను ఓకే చేస్తాడో? సుడిగాడు మళ్లీ ఎలా వస్తాడో చూడాలి.

# సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..?



డీజే టిల్లులో హీరోగా చేసి సూపర్ హిట్ కొట్టిన సిద్ధు జొన్నలగడ్డ జర్నీ ఏమి సాఫీగా జరగలేదు. ముందు చిన్న చిన్న రోల్స్ చేసుకుంటూ వచ్చి సైడ్ రోల్స్ నుంచి విలన్ రోల్స్ అలా లీడింగ్ యాక్టర్ గా ప్రమోట్ అయ్యాడు. కృష్ణా అండ్ హిస్ లీల సినిమా ఓటీటీ రిలీజ్ అయ్యి సిద్ధుకి మంచి పాపులారిటీ తెచ్చింది. ఇక డీజే టిల్లుతో అతని క్యారెక్టరైజేషన్ అతని పంచుల ప్రవాహం నెక్స్ట్ లెవెల్ అనిపించింది. టిల్లు బోయ్ గా ఆడియన్స్ లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సిద్ధు. ఆ సినిమా ఇచ్చిన బ్రేక్ తో టిల్లు స్క్వేర్ చేసి ఆ సినిమాతో కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు సిద్ధు. అప్పుడు ఉపేంద్ర.. ఇప్పుడు కాంతారా..? కెరీర్ లో 100 కోట్ల సినిమా పడితే.. కెరీర్ లో 100 కోట్ల సినిమా పడితే ఆ హీరో జోష్ ఎలా ఉంటుందో తెలుసు కదా.. అలానే సిద్ధు టిల్లు స్క్వేర్ తో తన మాస్ స్టామినా చూపించాడు. ఐతే ఆ తర్వాత మాత్రం అతని సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. జాక్ డిజాస్టర్ కాగా రీసెంట్ గా రిలీజైన తెలుసు కదా మిశ్రమ స్పందనతో సరిపెట్టుకుంది. థియేట్రికల్ రిలీజ్ లో సినిమా కొంతమంది బాగుందని అనగా.. మరికొంతమంది పెదవి విరిచారు. ఐతే రీసెంట్ గా డిజిటల్ రిలీజ్ తర్వాత కూడా సినిమాకు అదే రేంజ్ రెస్పాన్స్ వచ్చింది. %శూశ్రీంశీ =ఝుం% - ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! తెలుసు కదా సినిమాలో సిద్ధు రోల్ నిజంగానే టిపికల్ గా అనిపిస్తుంది. ఐతే డీజే టిల్లు అదే ఆడియన్స్ అంతా టిల్లు రోల్ ని బాగా ఇష్టపడి ఆ తర్వాత అతను చేస్తున్న ఏ పాత్ర అయినా దాంతో పోల్చుకుంటున్నారు. అక్కడ రిజల్ట్ తేడా కొట్టేస్తుంది. తెలుసు కదా సినిమా సిద్ధు కాబట్టే దేర్ చేశాడన్న కామెంట్ ఉంది. ఐతే ఆడియన్స్ అతని నుంచి ఇంకా ఏదో ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అతని మీద ఉన్న ఈ ఇష్టమే అతన్ని సాదాసీదా పాత్రల్లో చూడలేకపోతున్నారు అనేలా ఉంది. 'గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..! డీజే టిల్లు కాదు అంతకుమించిన ఎంటర్టైన్మెంట్.. అందుకే సిద్ధు కూడా నెక్స్ట్ రాబోతున్న సినిమాలతో డీజే టిల్లు కాదు అంతకుమించిన ఎంటర్టైన్మెంట్ ఇచ్చేందుకు రెడీ అనేలా ఉన్నాడు. బడాస్ తో పాటు మరో ప్రాజెక్ట్ సిద్ధు చేస్తున్నాడు ఈ రెండు సినిమాలు సిద్ధు ని ఇష్టపడే ఆడియన్స్ కి ఫుల్ ఫీస్ట్ అందిస్తుందని టాక్. మరి సిద్ధు జొన్నలగడ్డ నెక్స్ట్ సినిమాలైనా సూపర్ సక్సెస్ ఇస్తాయా లేదా అన్నది చూడాలి. సిద్ధు మాత్రం సక్సెస్ తో ఉత్సాహాన్ని తెచ్చుకున్నా తన ఫెయిల్యూర్స్ ని లెసన్స్ గా తీసుకుంటూ నెక్స్ట్ సినిమాలకు ఎలా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయాలి.. సూపర్ హిట్ సినిమాలు ఎలా అందించాలనే విషయం మీద గట్టి ఎఫర్ట్ పెట్టేస్తున్నాడని అర్థమవుతుంది.

## ఎట్టకేలకు గుడ్‌న్యూస్ చెప్పిన రాజా సాబ్ టీమ్




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ది రాజా సాబ్. హార్రర్ మూవీస్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ పలు కారణాల వల్ల ఎన్నో సార్లు వాయిదా పడుతూ ఆఖరికి జనవరి 9న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్నప్పటికీ ఇంకా ఈ సినిమా ప్రమోషన్స్ ను మొదలుపెట్టకపోవడంతో ఫ్యాన్స్ టెన్షన్ పడుతూ వచ్చారు. అప్పుడు ఉపేంద్ర.. ఇప్పుడు కాంతారా..? ఈసారైనా చెప్పిన డేట్ కు సినిమా రిలీజవుతుందా లేదా అని అనుమానపడిన వారు కూడా ఉన్నారు. అయితే వారందరి అనుమానాలకు చెక్ పెడుతూ మేకర్స్ రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ ను అనౌన్స్ చేశారు. రాజాసాబ్ నుంచి ఈ ఫస్ట్ సింగిల్ ప్రభాస్ బర్త్ డే రోజునే రిలీజ్ కానుందని అన్నారు. కానీ తెలియని కారణాల వల్ల అప్పుడు ఆ సాంగ్ రిలీజవలేదు. నవంబర్ 23న రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ మళ్లీ తర్వాత కూడా అదుగో ఫస్ట్ సింగిల్ ఇదుగో ఫస్ట్ సింగిల్ అన్నారు తప్పించి ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. అయితే ఇప్పుడు మేకర్స్ రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ గురించి ఓ కీలక అప్డేట్ ఇచ్చారు. రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ నవంబర్ 23వ తేదీన రిలీజ్ కానున్నట్టు చిత్ర యూనిట్ అధికారికంగా ఓ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేసింది. ఈ సాంగ్ లో ప్రభాస్ స్టైల్, రెబల్ సాబ్ స్వాగ్, రాజా సాబ్ వైబ్ తో పాటూ తమన్ మ్యూజికల్ మ్యాజిక్ కూడా ఉంటుందని డైరెక్టర్ మారుతి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! డిసెంబర్ 25 కల్లా ఫస్ట్ కాపీ రెడీ నవంబర్ 23న ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేసి, ఆ తర్వాత వరుసగా మిగిలిన సాంగ్స్ ను కూడా రిలీజ్ చేయాలని, సినిమాను కూడా డిసెంబర్ 25 నాటికల్లా ఫస్ట్ కాపీని రెడీ చేసి, ఇకపై పూర్తి స్థాయి ప్రమోషన్స్ ను నిర్వహించి, రాజా సాబ్ ను గ్రౌండ్ లెవెల్ ఆడియన్స్ కు కూడా రీచ్ అయ్యేలా చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో మొత్తం 5 సాంగ్స్ ఉన్నాయని సమాచారం. మొదటి సారి ప్రభాస్ హార్రర్ కామెడీ జానర్ లో సినిమా చేస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించింది.

## 'గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..!



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండకు నేషనల్ క్రష్ రష్మిక మందన్నకు వివాహ నిశ్చితార్థం అయింది అని జాతీయ మీడియాలోనూ వార్తలు వచ్చాయి. వచ్చే ఏడాది ఆరంభంలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారు అని, ఇద్దరూ ఎంగేజ్‌మెంట్ రింగ్స్ పెట్టుకుని తిరుగుతున్నారు అని కూడా ప్రచారం జరుగుతోంది. ఆ మధ్య రష్మిక మందన్న ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో చాలా మంది విజయ్ దేవరకొండ గురించి ప్రశ్నించిన సమయంలో ఆమె నవ్వుతూ, సిగ్గుపడుతూ మెలికలు తిరగడంతో మొత్తం విషయం అర్థం అయింది. ఇద్దరి మధ్య ప్రేమ మాత్రమే కాకుండా అంతకు మించి ఉంది, అది నెక్స్ట్ లెవల్‌కి వెళ్లబోతుంది అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మధ్య కాలంలో రష్మిక, విజయ్ దేవరకొండ తరచు కలిసి కనిపించడం ద్వారా ఇద్దరి మధ్య రిలేషన్ పై క్లారిటీ వచ్చింది అనే విషయం తెల్సిందే. %శూశ్రీంశీ =ఝుం% - ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాతో రష్మిక మందన్న... తాజాగా రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాలో హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే. సినిమాకు కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో మంచి ఫలితం రాలేదు. కానీ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక మంచి ప్రయత్నం, ఒక అమ్మాయి జీవితంలో ఎదుర్కొంటున్న పరిస్థితులను గురించి చక్కగా చూపించారు అంటూ చాలా పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. చూసిన కొందరు ప్రేక్షకులు కూడా పాజిటివ్‌గా రెస్పాన్స్ ఇచ్చారు. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తే హీరోగా దీక్షిత్ శెట్టి నటించిన విషయం తెల్సిందే. అతడి నటన సైతం ఆకట్టుకుంది. అతడి యొక్క చూపులతో పాటు, అతడి యొక్క యాక్టింగ్ విషయమై చర్చ జరిగింది. ఇప్పుడు అతడు బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. ఆ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో దీక్షిత్ పాల్గొంటున్నాడు. %శూశ్రీంశీ =ఝుం% - సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..? హీరో దీక్షిత్ శెట్టి ఇంటర్వ్యూలో... బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి సినిమా ప్రమోషన్‌లో భాగంగా దీక్షిత్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రష్మిక మందన్న గురించి స్పందించాడు. ఆసమయంలోనే ఇంటర్వ్యూ హోస్ట్ అందరిలో ఉన్న ప్రశ్న అయిన రష్మిక మందన్న ఎంగేజ్‌మెంట్, ఆమె ప్రేమ వ్యవహారం గురించి ప్రశ్నించారు. దాంతో దీక్షిత్ ఆ సమయంలో సమయస్ఫూర్తితో స్పందించాడు. రష్మిక మంచి నటి, ఆమెతో సినిమా షూటింగ్ సమయంలో కేవలం సినిమాల గురించి మాత్రమే మాట్లాడటం జరిగేది. ఎప్పుడు కూడా ఆమె యొక్క పర్సనల్ విషయాలను గురించి అడగలేదు. ఎప్పుడూ నేను ఆమె ప్రేమ వ్యవహారం గురించి ప్రశ్నించలేదు. కనుక నాతో గర్ల్‌ఫ్రెండ్ గా నటించినప్పటికీ ఆమె ప్రేమ వ్యవహారం గురించి తెలియదు అన్నాడు. అయినా అలాంటి విషయాలు నాకు అనవసరం అన్నట్లుగా దీక్షిత్ చాలా సైలెంట్ గా సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నాడు. %శూశ్రీంశీ =ఝుం% - మూవీ రివ్యూ : 12 ఏ రైల్వే కాలనీ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లి... రష్మిక మందన్న యానిమల్, పుష్ప, ఛావా సినిమాలతో పాన్ ఇండియా రేంజ్ లో మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ ఏడాది లో వచ్చిన సినిమాలతో ఆకట్టుకుంది. సల్మాన్ ఖాన్ తో చేసిన సికిందర్ సినిమా తీవ్రంగా నిరాశ పరిచిన కూడా ఆ సినిమా రష్మిక ఆఫర్లను తగ్గించలేక పోయింది. మొత్తానికి హీరోయిన్‌గా రష్మిక మందన్న బాలీవుడ్‌తో పాటు, అన్ని భాషల ఇండస్ట్రీలోనూ బిజీ బిజీగా సినిమాలు చేస్తోంది. ఒక వైపు పెద్ద హీరోలతో, వందల కోట్ల బడ్జెట్ సినిమాలు చేస్తూనే మరో వైపు నటిగా తనను తాను నిరూపించుకోవడం కోసం ఇలా గర్ల్‌ఫ్రెండ్ తరహా సినిమాలు చేస్తోంది. వచ్చే ఏడాది పెళ్లి చేసుకోబోతున్న నేపథ్యంలో రష్మిక సినిమా ఎంపిక కాస్త తగ్గించిందనే వార్తలు వస్తున్నాయి. అందుకే ఈమె చేతిలో కొత్త సినిమాలు ఎక్కువ లేవు. పెళ్లి తర్వాత చిన్న గ్యాప్ తీసుకుని రష్మిక మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి.



# ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..!

ఇక బాలీవుడ్‌లో ఈమె మూడు నాలుగు సినిమాలు చేస్తోంది. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నట్లు ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల నుంచి సమాచారం అందుతోంది.

మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె భారీ పారితోషికం తీసుకుంటున్న హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది. హిందీలో ఇంకా సరైన బ్రేక్ దక్కనప్పటికీ ఆమెకు వరుస సినిమా ఆఫర్లు వస్తున్నాయి. ఇక టాలీవుడ్‌లో మృణాల్ ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. ఆమె వద్దకు వారానికి ఒక నిర్మాత వెళ్తూనే ఉన్నాడట. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న మృణాల్ ఠాకూర్ త్వరలోనే డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అదే కాకుండా అల్లు అర్జున్-అట్లీ కాంబోలో రూపొందుతున్న సినిమాలోనూ మృణాల్ ముఖ్య పాత్రలో కనిపించబోతుంది. ఇక బాలీవుడ్‌లో ఈమె మూడు నాలుగు సినిమాలు చేస్తోంది. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నట్లు ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల నుంచి సమాచారం అందుతోంది. 'గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..! మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా... ఇప్పుడు బిజీగా ఉన్న మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. తీవ్రమైన ఒడిదొడుల మధ్య కెరీర్ సాగించింది. 2012లో బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చిన మృణాల్ ఆ సమయంలో అరకొర పారితోషికంతో చాలా ఇబ్బంది పడింది. అయినా నిరుత్సాహం చెందకుండా మంచి ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూనే వచ్చిందట. బుల్లి తెరపై వచ్చిన గుర్తింపుతో సినిమా ఇండస్ట్రీలో 2014లో ఎంట్రీ ఇచ్చింది. హలో నందన్ అనే చిన్న మరాఠి సినిమాలో నటించడం ద్వారా మృణాల్ ఠాకూర్ వెండి తెరకు పరిచయం అయింది. 2014లో మూడు సినిమాలతో వచ్చినా ఏ ఒక్కటి మృణాల్‌కి కమర్షియల్ బ్రేక్ తెచ్చి పెట్టలేదు. అయినా కూడా హీరోయిన్‌గా తన ప్రయత్నాలు చేయడం మాత్రం మానలేదు. మొత్తానికి మృణాల్ ఠాకూర్ ఎక్కడ తగ్గకుండా ప్రయత్నాలు చేస్తూ వచ్చింది. సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..? టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ బిజీగా... సాధారణంగా ఒక హీరోయిన్ లేదా మరెవ్వరైనా ఒకటి రెండు ప్రయత్నాలు చేసి, కొన్ని సంవత్సరాల వరకు ప్రయత్నించి వెనక్కి తిరిగి వెళ్లి పోతారు. కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం వరుస ఫెయిల్యూర్స్ వచ్చినా వెనక్కి తగ్గలేదు. అందుకు చాలా పెద్ద కారణం ఉందని ఇటీవల మృణాల్ ఠాకూర్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇండస్ట్రీలో పట్టు వదలని విక్రమార్కుడిగా ప్రయత్నాలు చేయడానికి కారణం కసి, కోపం అంటూ తన అమ్మకు జరిగిన ఒక అవమానంను గుర్తు చేసుకుంది. బంధువుల్లో కొందరు మా ఫ్యామిలీని చాలా చిన్న చూపు చూసేవారు. ముఖ్యంగా ఒక సారి అమ్మ బంధువులు కారు ఎక్కేందుకు ప్రయత్నించిన సమయంలో తిరస్కరణకు గురి అయింది. అప్పుడే నాకు చాలా బాధ అనిపించింది. ఆ సమయంలోనే నేను అమ్మకు సముచిత గౌరవం దక్కే విధంగా చేయాలని నిర్ణయించుకున్నాను, అందుకే ఇండస్ట్రీలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కష్టపడి నిలిచాను అంది. మూవీ రివ్యూ : 12 ఏ రైల్వే కాలనీ సీతారామం సినిమాతో మృణాల్ స్టార్‌డం.. ఇప్పుడు తన ఫ్యామిలీ మొత్తంలో అత్యంత ఖరీదైన కారు ఉన్నది తనకే అని, అమ్మ ఇప్పుడు ఆ ఖరీదైన కారులో తిరుగుతూ ఉంటే చాలా గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్న ఫీల్ కలుగుతుంది అన్నట్లుగా మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ అవుతోంది. మృణాల్ తన అమ్మపై ఉన్న ప్రేమతో, ఆమెను ఫ్యామిలీలో గర్వించే విధంగా చేయడం కోసం తాను చాలా కష్టపడింది. దాదాపు పదేళ్ల పాటు హిట్ లేకున్నా, ఆఫర్ల కోసం వెతుక్కుని మరీ మృణాల్ ఠాకూర్ సినిమాలు చేస్తూ వచ్చింది. తెలుగులో ఈమె సీతారామం చేసే వరకు హిందీలో చాలా సినిమాలు చేసినా కనీసం ఇండస్ట్రీ వర్గాల వారు ఈమెను గుర్తించే స్థాయిలో హిట్ పడలేదు. దాంతో మృణాల్‌కి కచ్చితంగా మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా సీతారామం అంటారు. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు ముందు ముందు ఆమెకు మరింత భారీ విజయాలను అందిస్తాయనే విశ్వాసం వ్యక్తం అవుతోంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559